


నేడు ఖమ్మం జిల్లాలో మంత్రి పొన్నం పర్యటన

ఖమ్మం ఖానాపురం హవేలి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఖమ్మం పర్యటనకు రానున్నారు. ఉదయం 7గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో బయలుదేరనున్న ఆయన ఉదయం 10:30గంటలకు ఖమ్మం చేరుకుని కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి సమీక్షలో పాల్గొంటారు. మధ్యాహ్నం భోజనం అనంతరం మధిర చేరుకుని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి మధిర కొత్త బస్టాండ్ భవనానికి శంకుస్థాపన చేసి.. సాయంత్రం 4గంటలకు రోడ్డు మార్గంలో హైదరాబాద్ తిరుగుపయనమవుతారు.

నగర పాలక సంస్థ కమిషనర్
సీసీల మార్పు

- పేషీలో అంతర్గత మార్పులు చేసిన అభిషేక్ అగస్త్య

ఆంధ్రజ్యోతి నిఘా

ఖమ్మం, జూలై17(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరపాలక సంస్థలోని కమిషనర్ సీసీలను అంతర్గత మార్పులు చేస్తూ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వార్డు ఆఫీసర్‌గా కొనసాగుతున్న బి.వీరబాబును సీసీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా.. పేషీలో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పి.పవన్‌కుమార్‌ను ఐటీ విభాగం ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఏప్రిల్ 1న జరిగిన అంతర్గత మార్పుల్లో భాగంగా వార్డు ఆఫీసర్‌గా ఉన్న పి.శ్రీలేఖకు ఐటీ విభాగం ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు ఇవ్వగా.. ప్రస్తుతం ఆ స్థానంలో పవన్ కుమార్‌ను నియమించారు. 'ఆయనంతే సెపరేటు' శీర్షికన ప్రక్షాళనకు పేషీలోని ఓ ఉద్యోగి అడ్డంకిగా మారుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని.. సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారికి వంత పాడుతున్నారన్న అంశాలపై కొందరు నిరుద్యోగులు సీఎంకు ఫిర్యాదు చేయగా.. ప్రస్తుతం ఆ లేఖ ఖమ్మం కార్పొరేషన్‌కు వచ్చినట్టుగా ఆంధ్రజ్యోతి పేర్కొంది. ఈ నేపథ్యంలో కమిషనర్ పేషీలోని ఉద్యోగుల మార్పులు చేయడం హర్షించదగిన విషయమే. అయినప్పటికీ కొంత కాలంగా ఐటీ విభాగంలో ఉన్న వారి ద్వారానే అక్రమాలు జరిగినట్టుగా నిర్ధారణవడంతో వారిని ఉద్యోగంలోనుంచి తొలగించిన సంఘటనలున్నాయి. కాగా ప్రస్తుతం అలాంటి ఆరోపణలే ఎదుర్కొంటున్న ఉద్యోగిని తిరిగి అదే విభాగానికి ఇన్‌చార్జ్‌గా నియమించడం చర్చనీయాంశంగా మారింది.



పత్తి విత్తనాలు మొలకెత్తకపోవడంతో స్ప్రింక్లర్లతో తడి అందిస్తున్న తిరుమలాయపాలెం రైతు స్వామి

చినుకు పడక.. విత్తు మొలవక..

- వానల కోసం రైతుల ఎదురుచూపు
- గత నెలలో పడిన వర్షాలకు విత్తు వేసిన రైతుల్లో దిగాలు
- నేలలో తడి లేకపోవడంతో ఆందోళన
- మరింత భయపెడుతున్న వర్షాభావం
- మేఘావృతం అవుతున్నా చినుకు రాల్చని వరణుడు
- మున్ముందు పరిస్థితులపైనా అన్నదాతల దిగులు

ఈ ఏడాది రుతుపవనాలు ముందుగా రావడం.. మే నెలలో.. అదీ రోహిణి సమయంలోనే వర్షాలు విస్తారంగా పడటంతో అన్నదాతలు ఎంతో సంతోషించారు. ఈ సారి కాలం కలిసిరాబోతోందన్న ఆశలతో సాగుకు సమాయత్తమయ్యారు. అప్పటికే అడపాదడపా పడిన అకాల వర్షాలకు మెట్ట భూములను సిద్ధం చేసిన కొందరు రైతులు.. మేలో పడిన వానలకు పత్తి విత్తనాలు కూడా వేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా సుమారు పదిహేను రోజులుగా వరుణుడు ముఖం చాటేశాడు. చినుకు జాడలేదు. దీంతో విత్తు వేసిన రైతుల్లో ఆందోళన మొదలైంది. అలాగే ఇతర పంటల సాగుకు సన్నద్ధమవుతున్న వారిలోనూ మున్ముందు పరిస్థితులపై దిగులు కనిపిస్తోంది.

ఖమ్మం, జూన్ 17 (ఆంధ్రజ్యోతిప్రతినిధి) : గత నెలలో పడిన ముందస్తు వానలతో సాగుకు ఉపక్రమించిన ఉమ్మడి జిల్లా రైతులకు ఎదురుచూపులే మిగిలాయి. జూన్ నెల సగం దాటినా వరుణుడు ముఖం చాటేయడంతో అన్నదాతలు తల్లడిల్లుతున్నారు. ముందస్తుగా వేసిన విత్తనాలు మొలకలు రాక.. చెరువులు, ప్రాజెక్టుల్లో నీరు చేరక ఆకాశంవైపు కొండంత ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రతీ రోజు మబ్బులు, వేయడం గాలులు వీయడంతో వర్షం కురుస్తుందని ఎదురుచూసిన రైతు చివరకు నిరాశ చెందాల్సి వస్తుంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే వేలాది ఎకరాల్లో రైతులు పత్తి విత్తనాలు వేయగా ప్రస్తుతం ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

గతేడాదితో పోలిస్తే తగ్గిన వర్షపాతం

ఖమ్మం జిల్లాలో గతేడాది జూన్ నెలలో సగటున 126.6 మి.మీ. వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా.. 197.8.మీ.మి. వర్షపాతం నమోదైంది. 58.7 మి.మీ. అధికంగా వర్షం పడింది. ఇక ఈ ఏడాది జూన్‌లో ఇప్పటి వరకు 67.9మి.మీ. సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 30.7మి.మీ మాత్రమే నమోదైంది. ఇంకా 54.8మి.మీ. వర్షపాతం లోటు కనిపిస్తోంది. గతేడాది జూలై సగటు వర్షపాతం 249.6మి.మీ. కాగా.. 303.2మి.మీ. అంటే 25.1మి.మీ. అధిక వర్షపాతం నమోదైంది. దీంతో ఆ ఏడాది రైతుల పంటలు సాఫీగా వేసుకుని పెంచుకోగలిగారు. ఆగస్టు, సెప్టెంబరులో కూడా సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయింది. జిల్లాలో 21 మండలాలకు గాను తల్లాడ, వేంసూరు మండలాల్లో మాత్రమే ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం నమోదుకాగా మిగిలిన మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదయంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతేడాది జూన్‌లో 134.4 మి.మీ.సాధారణ వర్షపాతానికి గాను 227.6మి.మీ. వర్షపాతం నమోదైంది. అంటే 38.4మి.మీ. అదనంగా వర్షం పడింది. కానీ ఈ ఏడాది జూన్‌లో ఇప్పటి వరకు 82.6మి.మీ సగటు వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా 44.7మి.మీ పడింది. అంటే 45.9మి.మీ. లోటు కనిపిస్తోంది. ఇక గతేడాది జూలైలో 302.5 మి.మీ. సాధారణ వర్షపాతానికి గాను 483.3మి.మీ.. అంటే 59.8మి.మీ. అదనంగా వర్షపాతం నమోదైంది. ఈఏడాది మొత్తం 23 మండలాల్లో సుజాతనగర్, టేకులపల్లి, అశ్వారావుపేట మండలాల్లోనే సాధారణ వర్షపాతం నమోదవగా.. మిగిలిన మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఇరుజిల్లాల్లో అధికంగా పత్తి సాగు..

ఉమ్మడిజిల్లాలో ఇప్పటికే రైతులు పలుచోట్ల పెద్దఎత్తున పంటలు వేశారు. కొన్నిచోట్ల కరివేద పద్ధతిలో వరి పంట సాగు చేస్తున్నారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో అధికంగా పత్తి విత్తనాలు వేశారు. ఖమ్మంజిల్లాలో పత్తి 23,236 ఎకరాలు, వరి 250 ఎకరాలు, మొక్కజొన్న 25, పెసర 1351, జనుము 450, పిల్లిపెసర 10, జీలుగులు 16వేల ఎకరాలు, వరినారుమళ్ల 7191 ఎకరాల్లో వేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పత్తి 48,076, వరి 183, మొక్కజొన్న 659, పెసర 44, జనుము 162, జీలుగులు 4500 ఎకరాల్లో వేశారు. ప్రస్తుతం ఈ పంటలకు సాగునీరు లేక వానలు రాక రైతులు దిగాలు చెందుతున్నారు. బోర్లు, మోటార్లున్న వద్ద పొలాలు తడిపేందుకు స్ప్రింక్లర్లు వినియోగిస్తున్నారు. బోర్లు, బావులున్నచోట పొలాలకునీరు షుళ్లిస్తున్నారు. అయితే ఈ సౌకర్యం లేనిచోట రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిస్తేనే పంటలకు ప్రాణం అన్నట్టుగా ప్రస్తుత పరిస్థితి ఉంది.

మూడెకరాల్లోపు వారికి
రైతు భరోసా జమ

- ఉమ్మడి జిల్లాలో 3,74,184 మంది రైతుల ఖాతాల్లోకి రూ.295.54కోట్లు



ఖమ్మం, జూన్ 17 (ఆంధ్రజ్యోతిప్రతినిధి) : వానా కాలం సాగు పెట్టుబడి సాయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమచేస్తోంది. సోమవారం ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో శ్రీకారం చుట్టగా.. సోమ, మంగళవారాల్లో ఉమ్మడిఖమ్మం జిల్లాలోని మూడెకరాల లోపు రైతుల ఖాతాల్లో రైతుభరోసా సొమ్ములను జమచేశారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో మూడెకరాల్లోపు ఉన్న 3,74,184 మంది రైతులకు రూ.295.54కోట్లపైచిలుకు సొమ్మును అందజేశారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 3,53,794మంది రైతులకుగాను రూ.436.84 కోట్లకు పైగా అందించాల్సి ఉండగా.. సోమ, మంగళవారాల్లో 2,60,791మంది రైతులకు రూ.193.44లక్షలు జమ చేశామని జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,13,398మంది మూడెకరాల్లోపు రైతులకు సోమ, మంగళవారల్లో రూ.102.10 కోట్లపైచిలుకు సొమ్మును అందించారు. ఇదిలా ఉంటే ఈ నెల 5నాటికి పట్టాదారు పాసుపుస్తకం పొంది.. డైరెక్ట్ బెనిఫిట్‌ట్రాన్స్‌ఫర్ ఫెయిలైన రైతులు సంబంధిత వ్యవసాయవిస్తరణ అధికారులను సంప్రదించి తమ ఖాతా నెంబర్లను నమోదుచేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

వ్యవస్థలు ప్రజల కోసం పనిచేయాలి

- ఖమ్మం నేల ఎంతో పవిత్రమైంది
- ఇక్కడ పనిచేయడం సంతోషం కలిగించింది
- అభివృద్ధి, సంక్షేమంలో మరింత ముందుకు సాగాలి
- పూర్వ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

వివరాలు : 7లో



ముజమ్మిల్‌ఖాన్‌ను గజమాలతో సన్మానిస్తున్న ఖమ్మం జిల్లా అధికారులు



సత్తుపల్లిలో అక్రమంగా ఏర్పాటు చేసిన ఇసుక డంప్

చెరువులను చెరబట్టి.. ఇసుకను రాబట్టి !

- సత్తుపల్లిలో అడ్డూ అదుపు లేకుండా ఇసుకాసురుల దందా
- వర్గాలుగా విడిపోయిన సాండ్ మాఫియా
- ఓ వర్గానికి రాజకీయ నాయకుల అండదండలు
- కాపు కాసి మరీ ప్రత్యర్థుల కదలికలు లీక్
- నచ్చితే నజరానా.. లేదంటే జరిమానా చందంగా అధికారుల చర్యలు

సత్తుపల్లి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అక్రమార్కులు చెరువులను చెరబడుతున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో.. అధికారుల చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న తీరుతో ఇసుకరాసులు తమ దందాను అడ్డూఅదుపూ లేకుండా కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే ఏపీకి సరిహద్దున ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలోకి ఏపీ నుంచి ఇసుక అక్రమ రవాణా మితిమీరుతోంది. వీటన్నిటిని చూస్తున్న అధికారులు తమకేమీ పట్టదన్నట్టు వ్యవసహరిస్తుండగా.. అక్రమార్కులు మాత్రం కొందరు రాజకీయ నాయకుల అండదండలతో తమ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారన్న విమర్శలు న్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇసుకను అక్రమంగా తెచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే స్థానిక చెరువులను చెరబడుతు న్నారు. మట్టిని తవ్వి అడుగున్న ఉన్న ఇసుకను తోడుతున్నారు. దీంతో చెరువులు ఇసుక క్వారీలుగా మారుతున్నాయి. అన్నింటికీ మించి ఇసుక అక్రమ రవాణా దారులు ఒకరిపై మరొకరు పై చేయి సాధించేందుకు పోటీలు పడి అధికారులను ప్రసన్నం చేసుకుంటుం టే.. ఇదే సమయంలో (మిగతా 6వ పేజీలో)

ఇందిర సౌర గిరి జల వికాసమెప్పుడో?

- పథకం ప్రారంభం కోసం పోడు రైతుల ఎదురుచూపు
- పైలెట్ గ్రామం బెండాలపాడులో ప్లాంట్ల ఏర్పాటు పూర్తి

6



విలేకరులతో మాట్లాడుతున్న మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి


జనవరి నాటికి ఖమ్మం మోడల్ మార్కెట్ సిద్ధం

- 23 రకాల మిర్చి పంటలకు కేరాఫ్ ఖమ్మం
- రాష్ట్ర వ్యాప్తంగా మార్కెటింగ్ శాఖ ఆదాయం రూ.782 కోట్లు
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి
- మార్కెట్ పునఃనిర్మాణ పనుల పరిశీలన, పురోగతిపై సమీక్ష

ఖమ్మం మార్కెట్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది జనవరి నాటికి ఖమ్మం మోడల్ మార్కెట్ సిద్ధమవుతుందని రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి పేర్కొన్నారు. నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించేందుకు మంగళవారం ఇక్కడికి వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. ఖమ్మం జిల్లా 23 రకాల మిర్చి పంటలకు ప్రసిద్ధి గాంచిందని, ఖమ్మం (మిగతా 6వ పేజీలో)

యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తి

- లక్ష్యం 66.928 మెట్రిక్‌టన్నులు కాగా.. కొన్నది 55,245మెట
- భద్రాద్రి జిల్లాలో 11,683 మెట్రిక్‌టన్నుల తగ్గుదల
- గతేడాది యాసంగి కంటే భారీగా పెరిగిన సేకరణ
- ఇంకా రైతుల ఖాతాల్లో జమకాని సన్నవడ్ల బోనస్



ఇటీవల సేకరించిన ధాన్యం

కొత్తగూడెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : యాసంగి ధాన్యం కొనుగోళ్లు ముగిశాయి. దీంతో ఈ ఏడాది యాసంగికి సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత శనివారం మూసేశారు. తొలుత కొనుగోళ్లు కొంత ఆలస్యంగా ప్రారంభమైనా.. లక్ష్యానికి చేరువయ్యారు. అకాల వర్షాల కారణంగా చాలామంది రైతులు ధాన్యాన్ని ప్రైవేట్ ట్రేడర్లకు విక్రయించడంతో పౌరసరఫరాలశాఖ లక్ష్యం మేరకు ధాన్యం సేకరణ జరగలేదు. జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు లక్ష్యం 66.928మెట్రిక్ టన్నులు కాగా.. 55,245 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సుమారు 82శాతాన్ని ధాన్యాన్ని సేకరించారు. అయితే గతేడాది యాసంగి కొనుగోలు పెరిగినా.. ఈ ఏడాది యాసంగి లక్ష్యం కంటే 11,683 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు తగ్గింది. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ.500ల చొప్పున బోనస్ ప్రకటించినప్పటికీ ఇప్పటికీ రైతాంగానికి వారి వారి ఖాతాల్లో జమచేయలేదని ఆరోపణలు వినిపిస్తోన్నాయి.

2.31లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి

భద్రాద్రి జిల్లాలో రైతాంగం 77వేల ఎకరాల్లో యాసంగి వరి పంటను సాగు చేయగా 2.31లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని వ్యవసాయ శాఖ చెబుతోంది. అయితే 66,928 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడమే లక్ష్యంగా పౌరసరఫరాల శాఖ వీపీసీఎస్, జీసీసీ, డీఆర్‌డీఏ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో 145 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 8,222మంది రైతుల నుంచి రూ.127.80 కోట్ల విలువైన 55,245 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ క్రమంలో రైతులకు రూ.125.31కోట్లను చెల్లించారు. గత యాసంగి సీజన్‌లో జిల్లాలో 67,970 మెట్రిక్ టన్నుల (మిగతా 6వ పేజీలో)



రేణుకాచౌదరిని సన్మానిస్తున్న కట్ల రంగారావు, వైరా నాయకులు

రేణుకా చౌదరికి ఘన సన్మానం

- ఎంపీని హైదరాబాద్‌లో కలిసిన వైరా నేతలు

వైరా, జూన్ 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో వైరా కాంగ్రెస్ నాయకులు ఆమె నివాసంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శుల్లో రేణుకాచౌదరి సిఫారసుల మేరకు వైరాకు చెందిన కట్ల రంగారావుకు అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో ఆమెకు కృతజ్ఞతలు తెలిపేందుకు రంగారావు, పలువురు నేతలు, కార్యకర్తలతో కలిసి హైదరాబాద్ వెళ్లి రేణుకను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రేణుకచౌదరి మాట్లాడుతూ కట్ల రంగారావు 35సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో వివిధ హోదాల్లో పనిచేసి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, అలాంటి వ్యక్తికి తన ద్వారా పార్టీలో అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి ఎవరికైనా తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యకమంలో కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, కట్ల సంతోష్, సయ్యద్ అన్వర్ పాషా, గుత్తికొండ వీరబాబు, రేచర్ల పుల్లయ్య, పాణెం భాస్కర్ గుడిమల్ల రత్తయ్య, భాస్కర్, షేక్ రసూల్ నల్లమల ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

రేపు ఫుట్‌బాల్ ఎంపికలు

ఖమ్మం స్పోర్ట్స్, జూన్ 17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19న వీవీ పాలెం జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్స్‌లో జూనియర్ బాలుర ఫుట్‌బాల్ జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి కళ్యాణపు ఆదర్శ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపికచేసి ఈనెల 28 నుంచి జూలై 1 వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు 2009, 2010, 2011 సంవత్సరాలలో జన్మించి ఉండాలన్నారు.

ఖమ్మం కవిత్వానికి తెలుగు ప్రాంతమంతటా మంచి పేరుంది. ఘనత వహించిన సాహిత్య దిగ్గజాలకు ఖమ్మం గుమ్మం కావటంతో వారి కవిత్వానికి బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఖమ్మం అంటే కవిత్వ గుమ్మం అనే నానుడి ఠక్కున గుర్తొస్తుంది. అటువంటి కవిత్వ కీర్తి కిరీటంలో ఎందరెందరో కవులు పొదగబడ్డారు. వారిలో ఒకరు షుకూర్. దాశరథి కృష్ణమాచార్య, శ్రీశ్రీ, తుమ్మల సీతారామారావు, పాపినేని శివశంకర్, నాయిని కృష్ణకుమారి తదితర ఎందరెందరో లబ్ధప్రతిష్ట సాహితీవేత్తల ప్రశంసలందుకున్న కవి షుకూర్ అనేక దశాబ్దాలుగా కవిత్వ కృషి చేస్తున్నారు.



షుకూర్

కవిత్వ రెక్క..

- ఖమ్మం కవిత్వ దిగ్గజం షుకూర్
- మహామహుల ప్రశంసలు
- అభ్యుదయ రచయితగా గుర్తింపు
- ముస్లిం అయినప్పటికీ తెలుగుపై పట్టు

ఖమ్మం సాంస్కృతికం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): సాహిత్యంలో నూతన ప్రక్రియలను ఇష్టపడే షుకూర్ సుగమ్ బాబు కనుగొన్న రెక్కలు అనే ప్రక్రియను మరింత వ్యాప్తిచేశారు. రెక్కవాల్చని చూపు, రెక్కల ఆకాశం అనే పుస్తకాలను ఇప్పటివరకు ముద్రించారు. దర్పణం అనే మరో పద్య సంపుటికి అముద్రితంగా ఉంది.

దాశరథి ప్రశంస...


విజయవాడలో 1979లో జరిగిన సాహిత్య కార్యక్రమం సందర్భంగా షుకూర్... ప్రముఖ సాహితీవేత్త దాశరథి కృష్ణమాచార్య ప్రశంసపొందారు. దక్షిణ ఆఫ్రికా విప్లవ వీరుడు బెంజిమెన్ మెలాసేను స్మరిస్తూ రుబాయిలు అనే ప్రక్రియలో కవిత్వం రాసి ఆ సభలో చదివి వినిపించటంతో సంతోషించిన దాశరథి షుకూర్‌ను మెచ్చుకున్నారు. మా ఖమ్మం కవుల గొప్పతనం చూడండి అంటూ ఆ సభలో ఉన్న పాపినేని శివశంకర్, నాయిని కృష్ణకుమారి, ఆవుల పాటి సాంబశివరావు తదితర సాహితీవేత్తలకు పరిచయం చేశాడు. ఇంటర్ చదువుతున్న దశలోనే ఈయనలోని సాహిత్య ప్రతిభను గుర్తించి విజయవాడ తదితర ప్రాంతాల్లో జరిగే సాహిత్య సభల్లో మాట్లాడేందుకు ఆహ్వానించేవారు. ఆవిధంగా మరొకసారి విజయవాడ సభలో మాట్లాడుతుండగా అప్పటి ప్రముఖ సాహిత్య దిగ్గజం తుమ్మల సీతారామయ్య ఈయన ప్రతిభను మెచ్చుకోవటంతోపాటు అప్పటికప్పుడు పద్యం రూపంలో ప్రశంసించారు. గుంటూరులో జరిగిన సదస్సులో జాషువా సాహిత్యంపై ప్రసంగిస్తున్నప్పుడు వ్యాకరణవేత్త బొడ్డుపల్లి పురుషోత్తం ప్రశంసలు దక్కించుకున్నాడు.

అవిశ్రాంత సాహిత్యం..

విద్యుత్ శాఖలో అంచెలంచెలుగా రికార్డు అసిస్టెంట్ నుంచి అకౌంట్స్ ఆఫీసర్ వరకు ఎదిగిన షుకూర్ ఉద్యోగ విరమణ చేసినప్పటికీ సాహిత్యంలో మాత్రం కొత్త ప్రక్రియలను కనుగొంటూ ముందుకు సాగుతున్నారు. సాహిత్య సభల్లో చురుగ్గాపాల్గొంటున్నారు.

ఎర్రకోటపై ఎర్రజెండా..

ఎర్రకోటపై ఎర్రజెండా అనే కవితతో 1978లో షుకూర్ తన కవిత్వ ప్రస్థానాన్ని ప్రారంభించారు. హైస్కూల్ దశనుంచే వామ పక్ష విద్యార్థి సంఘంలో పని చేసి ఉన్నప్రభావం కారణంగా అభ్యుదయ కవిత్వం వైపు మొగ్గు చూపారు. మొదటి కవితను కాలేజీ మేజగ్రెన్ కోసం రాసి మెప్పుపొందాడు. నాస్తిక భావజాలం గల షుకూర్‌పై ప్రముఖ రచయితలు రంగనాయకమ్మ, సీవీలు రచించిన రామాయణ విషవృక్షం, నరబలి వంటి రచనలు ప్రభావం చూపాయి. జాషువాను విపరీతంగా అభిమానించే



షుకూర్ మహాకవి శ్రీశ్రీని మిర్యాల రామకృష్ణ రాసిన వస్తు సంవిధానంతో సమగ్రంగా తెలుసుకున్నారు. పలుసభలలో ఆయన రచనలను అనర్గళంగా మాట్లాడటం ద్వారా శ్రీశ్రీ ప్రశంసలు అందుకున్నారు.

గ్రంథాలయ పాఠకుల సంఘం కార్యదర్శిగా..

పుస్తక పఠనంపై విపరీత వ్యామోహం గల షుకూర్ ఆకాలంలో గ్రంథాలయ పాఠకులసంఘం కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గ్రంథాలయాల ప్రాధాన్యం, పుస్తక పఠన ఆవశ్యకతను తెలియజేస్తూ గోడలపై నినాదాలు రాయించటంతోపాటు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహనీయుల, సాహిత్య దిగ్గజాల చిత్రపటాలను ఏర్పాటు చేయించారు. సాహితీ స్రవంతి సాహిత్య వేదికకు ఖమ్మం జిల్లా తొలి అధ్యక్షుడిగా వ్యవహరించారు. హీరాలాల్ మోరియా, పుల్లాభట్ల, కవిరాజమూర్తి తదితర సాహిత్య దిగ్గజాలతో కలిసి సాహిత్య వ్యాప్తికి కృషి చేశారు.

పద్య కవిత్వంలో సైతం..

ముస్లిం అయినప్పటికీ తెలుగు అనర్గలంగా మాట్లాడటమే కాక పద్యకవిత్వంలో సైతం తన ప్రతిభను చాటుకొని ప్రముఖ కవులు, సాహితీవేత్తల మెప్పుపొందటం గమనార్హం. చిన్నతనంలో వీధిబడిలో చదివిని పెద్ద బాలశిక్ష ప్రభావం వల్ల తెలుగు భాషలో ప్రావీణ్యం సాధించటంతోపాటు ఉపాధ్యాయులే ఆశ్చర్యపోయే విధంగా తెలుగు పదాలకు నానార్థాలు వివరించేవారు. పద్యాలు, శతకాలు, బాలరామాయణం, బాలభారతం తదితరాలు కంఠస్థం చేశారు. ఇతడిలోని ప్రతిభను గమనించి చిన్నిరామారావు అనే ఉపాధ్యాయుడు పాఠశాల పక్కనే ఉన్న గ్రంథాలయాన్ని పరిచయం చేశాడు. దాంతో గోడ దూకి వెళుతూ రోజూ విపరీతంగా సాహిత్య పుస్తకాలను చదవటం అలవాటు చేసుకున్నారు. కోదండ రామాచార్యులు, రామకృష్ణరామాయణం , ఉప్పలరాజ గోపాలం, తిరుమలయ్య, వంటి ఉపాధ్యాయుల తోడ్పాటుతో సాహిత్యంలో మరింత రాటుదేలారు. ఉపాధ్యాయులు ఇతనికి విద్యార్థి కల్పతరువు అనే పుస్తకాన్ని బహూకరించగా అది తనలోని సాహిత్య వ్యాప్తికి మరింత తోడ్పడింది. ఉపాధ్యాయులు అవధానాలు, తదితర సాహిత్య గోష్టులకు సైతం తమ వెంటతీసుకు పోవటంతో పద్యకవిత్వం బలపడింది.



పిక్నిక్‌లో విందు భోజనాలు చేస్తున్న మహిళలు(ఫైల్)

చలో.. పిక్నిక్

- విందుతోపాటు దిల్ పసందు...
- ఆహ్లాదానికి నెలవులు.. పిక్నిక్ స్పాట్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు విడిది కేంద్రాలు

నేడు ప్రపంచ పిక్నిక్ దినోత్సవం

ఖమ్మం సాంస్కృతికం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): సహజ అడవులు, పర్యాటక, ప్రకృతి ప్రదేశాలకు పేరెన్నికగల ఉమ్మడి జిల్లా పిక్నిక్ కేంద్రాలకు సైతం కేరాఫ్‌గా అలరారుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రకృతి, పర్యాటక కేంద్రాలు విడిది ప్రాంతాలుగా సేద తీరుస్తున్నాయి. రోటీన్ జీవితంలోని ఒత్తిడిని తగ్గించుకునేందుకు పిక్నిక్ స్పాట్‌లు ఎంతగానో దోహద పడుతున్నాయి. గలగలపారే నదులు, ఒంపుసొంపుల వాగులు, వంకలు కొండలు, గుట్టలు, దుమికే జలపాతాలు, పచ్చని చెట్లు, ఫల, పుష్పాల తోటలు, అటవీ సంపద, వన్యప్రాణులు పిక్నిక్ కేంద్రాల్లో సందర్శకులను ఆహ్లాదానికి గురిచేస్తున్నాయి.

ఒత్తిడి నుంచి విముక్తికి...

పర్యాటక, ప్రకృతి ప్రదేశాలను ఏడాదిలో ఎప్పుడైనా సందర్శించినా పిక్నిక్‌లకు మాత్రం ప్రత్యేకంగా కొంత కాలం ఉండటం గమనార్హం. కార్తీక మాసం, వనభోజనాల సమయంలో అధికంగా పిక్నిక్‌లను ఏర్పాటు చేసుకుంటారు. విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల్లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది ప్రత్యేకంగా ఒక రోజును ఆనందంగా గడిపేందుకు రోజువారి పని ఒత్తిళ్ళ, చదువు భారాలను తగ్గించుకునేందుకు పిక్నిక్‌లను ఆశ్రయిస్తారు.

ఆధునిక జీవనంలో, మారిన ఉద్యోగ, వ్యాపార తీరులతోపాటు విద్యారంగంలో సైతం తీవ్ర వత్తిడి ఏర్పడుతోంది. విద్యార్థులు ర్యాంకులు, మార్కుల ఒత్తిడికి ఉద్యోగులు లక్ష్యాల సాదన ఒత్తిడికి గురవటం సహజమే. ఏడాదండా ఈ తరహా జీవనం పరిపాటి కాగా ఒక రోజైనా అటువంటి వత్తిడికి చెక్ పెట్టి మరలా కొత్త ఉత్సాహాన్ని అందిపుచ్చుకునేందుకు పిక్నిక్‌లు ఎంతగానో ఉపకరిస్తాయి.

ప్రకృతిలోకి నడక...

పిక్నిక్‌లు అంటేనే ప్రకృతిసిద్ధ పర్యాటక ప్రదేశాలు కనుక విద్యార్థులు సహా పెద్ద వారు సైతం ఎంతో మక్కువ చూపుతారు. ఇక కార్తీక మాసం సమయంలో వన భోజనాల పేరుతో తోటల్లో తదితర పర్యాటక ప్రాంతాలకు సామూహికంగా తరలుతారు.

ఉమ్మడ జిల్లాలో ఎన్నెన్నో..

జిల్లాలో కిన్నెరసాని, భద్రాచలం, పర్ణశాల, కొత్తగూడెం ప్రాంతాల్లోని అడవులు, పాలేరు రిజర్వాయర్, ఖమ్మంలోని అర్బన్ పార్క్, దానవాయిగూడెం రిజర్వాయర్, నేలకొండపల్లి బౌద్ధక్షేత్రం, లకారం చెరువు, వైరా చెరువు, అశ్వాపురం మండలంలో గుబ్బల మంగమ్మ దేవాలయం, తుమ్మల చెరువు, చర్ల మండలంలో తాలిపేరు ప్రాజెక్టు వాజేడు మండలం బొగత జలపాతం, మణుగూరు మండలంలో రథం గుట్ట, పెనుబల్లి మండలంలో కనకగిరి గుట్టలు, తదితర మామిడి తోటలు పిక్నిక్ కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయి.



నేలకొండపల్లి బౌద్ధ స్తూపం

చెరువులను చెరబట్టి..
ఇసుకను రాబట్టి!

(5వ పేజీ తరువాయి)

కొందరు రాజకీయ నాయకులు అక్రమార్కుల్లో కొందరికి ఆపన్నహస్తం అందిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మట్టి కింద ఇసుక..

సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలోని వేశ్యకాంతల చెరువులో మట్టిని కొందరు అక్రమంగా తవ్వి రవాణా చేసే సమయంలో మట్టి కింది భాగంలో ఇసుక భారీ స్థాయిలో ఉన్నట్టు బయటపడింది. దీంతో ఏకంగా అక్కడ ఇసుక క్వారీ ఏర్పాటు చేశారు. రాత్రి సమయాల్లో ఇసుకను తవ్వి పట్టణంలో పలు ప్రాంతాల్లో వందలాది టన్నులను డంపు చేశారు. కొద్ది రోజులు సాగిన ఈ వ్యవహారం బయటకు పొక్కటం.. దీనిపై మరో వర్గం వారి ఫిర్యాదుతో అధికారులు ఆ ఇసుక డంప్‌లను సీజ్ చేసి సదరు అక్రమార్కుడిపై చర్యలు తీసుకున్నారు.

ఆంధ్రా నుంచి ఆగని రవాణా

ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల నుంచి సత్తుపల్లి, బేతుపల్లి, రేజర్ల, పెనుబల్లి, వేంసూరులకు చెందిన కొందరు అక్రమార్కులు ఇసుకను రోజూ అక్రమంగా లారీల్లో సరిహద్దులు దాటించి సత్తుపల్లి పట్టణం సహా నియోజకవర్గంలోని మండలాల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ రవాణా, వ్యాపారంలో తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా అన్ని స్థాయిల్లో లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి. సత్తుపల్లి పట్టణంలో ప్రధాన రహదారి, ఆర్ అండ్ బీ పక్కనున్న రోడ్డులో పెద్ద సంఖ్యలో ఏపీ నుంచి వచ్చిన ఇసుక లారీలను నిలిపి ట్రాక్టర్లలోకి తరలించి బహిరంగంగా విక్రయిస్తున్నారంటే సంబంధిత అధికారుల అండదండలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని వాహనాలు అప్పుడప్పుడు పట్టుబడుతున్నా కొన్నింటికి జరిమానాలతోనే సరిపెడుతూ ఇసుకను తహసీల్దార్ కార్యాలయాల్లో డంప్ చేయించి పంపుతున్నారని తెలుస్తోంది. ఆంధ్రా నుంచి అక్రమంగా ఇసుక లారీలు పట్టుకున్నా పెనాల్టి చెల్లించి మళ్లీ అక్రమార్కులు తమ ఇసుక వ్యాపారాన్ని యథావిధిగా కొనసాగిస్తున్నారు.



చెరువులో తవ్విన ఇసుక క్వారీ

వర్గాలుగా అక్రమార్కులు..

ఇప్పటి వరకూ ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వారిలో కొందరు ఎదుటి వారిపై ఆధిపత్యం చెలాయించేందుకు ఎవరికి వారు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమ రవాణా వ్యవహారాన్ని కొందరు బట్టబయలు చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై అధికారులకు ఒకరిపై ఒకరు సమాచారం ఇచ్చుకుంటున్నారు. దీంతో ఇటీవల కాలంలో ఆంధ్రా నుంచి ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుబడుతున్నాయి. స్థానికంగా ఇసుక విక్రయించే వారు ఉంటే తమ అక్రమ వ్యాపారం నడవదనే ఉద్దేశ్యంతో చిన్న వ్యాపారులను పూర్తి స్థాయిలో తమ పలుకుబడి ఉపయోగించి నియంత్రించారు. వేశ్యకాంతల చెరువులో ఇసుక తవ్వి డంప్ చేసిన వ్యక్తిని కూడా ఆంధ్రా ఇసుక వ్యాపారులే తమ పలుకుబడి ఉపయోగించి అధికారులకు పట్టించారనే ప్రచారం జరుగుతోంది. వేంసూరులో ఇటీవల పట్టుబడిన ఆంధ్రా ఇసుక లారీల సమాచారం కూడా అక్రమ వ్యాపారుల మధ్య వచ్చిన పొరపొచ్చాల వల్లే వెలుగులోకి వచ్చిందని అంటున్నారు.

రాజకీయ నాయకుల అండ....

ఇసుకను అక్రమంగా ఆంధ్రప్రదేశ్ నుంచి రవాణా చేస్తున్నా వారిలో కొందరికి రాజకీయ నాయకుల అండదండలు అందిస్తున్నారనే విమర్శలున్నాయి. తమకు అనుకూలంగా ఉన్న వారి ఇసుక వాహనాలు పట్టుకున్న సమయంలో సదరు వాహనాలు తమ వారివే అంటూ అధికారులకు చెప్పి విడిపించటం పరిపాటిగా మారిందని చెపుతున్నారు. ఇటీవల నియోజకవర్గంలో పట్టుకున్న ఇసుక వాహనాలకు సంబంధించి ఒక నాయకుడు అధికారుల వద్దకు వెళ్లి మరీ పైరవీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. పట్టుబడిన ఒక లారీలో రెండు మూడు టన్నుల ఇసుక మాత్రమే అన్‌లోడ్ చేయించి వాహనాలు వదిలించినట్లు సమాచారం. కొందరు నాయకులు అభయహస్తం ఇవ్వటంతో అక్రమార్కులు కూడా రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలో కొందరు అధికారులు కూడా నచ్చితే నజరానా.. నచ్చకుంటే జరిమానా.. అన్నట్టు తమ చర్యలను కొందరికే పరిమితం చేస్తున్నారనే విమర్శలున్నాయి.

జనవరి నాటికి ఖమ్మం మోడల్ మార్కెట్ సిద్ధం

(5వ పేజీ తరువాయి)

మార్కెట్‌లో తేజా రకం మిర్చిని అంతర్జాతీయ వ్యాపారులు కొనుగోలు చేస్తారని, అందుకే ఇక్కడి మార్కెట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో పునఃనిర్మిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. రూ. 155 కోట్లతో నిర్మించ తలపెట్టిన పనుల్లో భాగంగా మార్కెట్‌లో మొదట విడతగా రూ. 114 కోట్లతో ఏడు పెద్ద షెడ్లు, ఒక కోల్డ్‌స్టోరేజీ, అధునాతన మరుగుదొడ్లు, ఒక అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నిర్మిస్తున్నామన్నారు. ఇవి 2026 జనవరి కల్లా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఖమ్మం మార్కెట్ తరువాత హైదరాబాద్‌లోని కోహెడలో ఫ్రూట్ మార్కెట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అంతే కాకుండా నిజామాబాద్‌లో పసుపు బోర్డు కూడా దేశ వ్యాప్తంగా ప్రత్యేకమైనదని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఆదాయం రూ. 782 కోట్లు సమకూరిందని, వచ్చే ఏడాదికల్లా దాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారికి లైసెన్సులు ఇస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటీల్లో ఉద్యోగుల సంఖ్యను పెంచేందుకు నియామకాలు చేయాల్సిందిగా ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. ఆమెవెంట రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అదనపు డైరెక్టర్ రవికుమార్, జేడీ ఉప్పల శ్రీనివాసరావు, డీడీ పద్మావతి ఉన్నారు.

ఇందిర సౌర గిరి జల వికాసమెప్పుడో?

- గతనెలలో డిప్యూటీ సీఎంతో ప్రారంభానికి సన్నాహాలు..
- పలు కారణాలతో నాటి కార్యక్రమం వాయిదా

చంద్రుగొండ, జూన్ 17(ఆంధ్రజ్యోతి): పోడు భూములకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూరు శాతం రాయితీతో రెడ్కో సంస్థ ద్వారా అమలు చేయనున్న ఇందిర గిరి జల వికాసం పథకం కోసం వందలాది పోడు రైతులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామాన్ని ఈ పథకం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి... ప్లాంట్లు ఏర్పాటు పూర్తి చేశారు. ఆ తర్వాత గత నెల 10న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పథకాన్ని ప్రారంభిస్తారని ప్రకటించిన అధికారులు అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేశారు. కానీ పలు అనివార్య కారణాలతో నాడు ఈ కార్యక్రమం వాయిదా పడింది. అయితే వాయిదా పడి నెల రోజులు దాటినా పథకం ప్రారంభం కాకపోగా.. అసలు ఎప్పుడు ప్రారంభిస్తారో నన్న దానిపై ఇటు అధికారులకు.. అటు లబ్ధిదారులకు స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారా అని బెండాపాడుకు చెందిన ఇద్దరు లబ్ధిదారులు పద్దం వెంకటేశ్వర్లు, రేసు నాగరాజు ఎదురుచూస్తుండగా.. ఇక్కడ ఈ పథకం ప్రారంభమైతే.. మిగతా పోడు భూములకు కూడా ఈ పథకం అందుతుందని వందలాది పోడు రైతులు ఆశగా ఉన్నారు.



పోడు భూమిలో ఏర్పాటు చేసిన సోలార్ పలకలు



బోరు బావిలో అమర్చిన మోటారు

నూరుశాతం రాయితీతో

పోడు భూములకు సాగునీరు అందించి.. సస్యశ్యామలం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూరు శాతం రాయితీతో రెడ్కో సంస్థ ద్వారా ఇందిర గిరి జల వికాసం పథకానికి రూపకల్పన చేసింది. రెండున్నర ఎకరాల పోడు భూమి పట్టా పొందిన ప్రతీ రైతుకు రూ.6లక్షల విలువైన పథకం అందనున్నది. ఈపథకంలో బోరు బావితో పాటు, 5హెచ్‌పీ మోటారు, పైపులు, సోలార్ పలకలు, డ్రిప్, తదితర సామగ్రిని ఏర్పాటు చేస్తారు. నీటి వనరులు లేని అటవీ ప్రాంతంలో ఇలాంటి పథకం అమలు జరిగితే ఆయిల్ పామ్ సాగుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పోడు రైతులు ఇప్పటికే తెలిపారు. అదే జరిగితే పోయిన వేలాది ఎకరాల అడవి స్థానంలో తిరిగి పచ్చదనం పరిఢవిల్లుతుందని అటవీ అధాకారులు కూడా పేర్కొంటున్నారు.

యాసంగి ధాన్యం
కొనుగోళ్లు పూర్తి

(5వ పేజీ తరువాయి)

ధాన్యం సేకరణ లక్ష్యం కాగా 2,302 మంది రైతుల నుంచి 13,708మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ. 2,320 ధరను నిర్ణయించగా సాధారణ రకానికి రూ. 2,300 చొప్పున చెల్లించారు.

పొలాల వద్దే ప్రైవేట్ వ్యాపారుల కొనుగోళ్లు..

ప్రైవేట్ వ్యాపారులు రైతుల పొలాల వద్ద ఏర్పాటుచేసిన కల్లాలు, ఇళ్ల వద్దకు వెళ్లి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కొన్ని నిబంధనలను ఏర్పాటుచేయడం వల్ల కొందరు రైతులు ప్రైవేట్ ట్రేడర్లకే ధాన్యాన్ని అమ్మేందుకు మొగ్గు చూపారని కూడా ఆరోపణలు వినిపిస్తోన్నాయి. రైతులు పండించిన ధన్యానికి తేమశాతం 17లోపు ఉండాలని, తాలు గింజలు, వ్యర్థాలు లేకుండా శుభ్రపర్చి కొనుగోలు కేంద్రాలకు తేవాలని నిబంధనలు విధించడంతో వారు ప్రైవేట్ వ్యాపారులను కొందరు రైతులు ఆశ్రయించినట్లు తెలుస్తోంది. తాలు వ్యర్థాల పేరుతో క్వింటాకు 5కేజీల చొప్పున తూకం ఎక్కువ వేశారని కూడ ఆరోపణలు వినిపిస్తోన్నాయి. దీంతో ధాన్యం పండించిన వెంటనే రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించడం మేలని రైతులు భావించి వారికి కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

అయితే గతం కంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ఎక్కువ మంది రైతులు ధాన్యాన్ని అమ్మడం వల్ల ఇటీవల కాలంలో ప్రభుత్వ ధాన్య సేకరణ భారీగా పెరిగిందని చెప్పవచ్చు. అయితే ప్రభుత్వం సన్న ధాన్యానికి ఏడాది యాసంగి సీజన్‌లో రూ.18. 48కోట్లు బోనస్ చెల్లించాల్సి ఉంది. ఆ డబ్బులను ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలో జమచేయాలని కూడా రైతాంగం కోరుతోంది.

రాష్ట్రంలో మూడు సహకార
శిక్షణ కేంద్రాల మంజూరు

- ఖమ్మంతో పాటు మరో రెండు జిల్లాల్లో ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మరో మూడు సహకార శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేస్తే రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఎం. రఘునందన్‌రావు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర సహకారశాఖ కమిషనర్ సమర్పించిన ప్రతిపాదనలమేరకు ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో శిక్షణ కేంద్రాలు మంజూరు చేసినట్లు ఈ మేరకు జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్, వరంగల్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, ఇక నుంచి మరో మూడు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సహకార యూనియన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదలచేశారు. రాష్ట్రంలో కొత్త సహకార శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవస్థలు ప్రజల కోసం పనిచేయాలి

- ఖమ్మం నేల ఎంతో పవిత్రమైంది
- ఇక్కడ పనిచేయడం సంతోషం కలిగించింది
- బదిలీపై వెళుతున్న పూర్వ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్
- ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా అధికారులు



మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పక్కన అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, సీపీ సునీల్‌దత్

ఖమ్మం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : వ్యవస్థలు ప్రజల కోసం పనిచేయాలి, న్యాయం, నిబంధనల ప్రకారం పనిచేస్తే ప్రజల ముఖాల్లో సంతోషం కనిపిస్తుందని బదిలీపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్‌గా వెళుతున్న ముజమ్మిల్ ఖాన్ పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో ఖమ్మం జిల్లా మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవలి బదిలీల్లో పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా వెళుతున్న ముజమ్మిల్‌ఖాన్‌కు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా అధికారులు మంగళవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తొలుత కలెక్టరేట్‌కు చేరుకున్న ముజమ్మిల్‌ఖాన్‌కు గిరిజనసంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నేల చాలా పవిత్రమైందని, ఇక్కడ పనిచేయడం చాలా సంతృప్తినిచ్చిందని, మున్నేరు వరదల సమయంలో అధికారులు, సిబ్బంది అద్భుతంగా పనిచేశారని గుర్తుచేశారు. ప్రజలతో మమేకమై క్షేత్రస్థాయిలో వారి సమస్యలను పరిష్కరించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. హుస్నాబాద్‌లో సబ్‌కలెక్టర్‌గా మొదటిసారిగా విధుల్లో చేరిన కొత్తలో ఓ వృద్ధురాలు తనవద్దకు వచ్చి దరఖాస్తు ఇచ్చి సమస్యల పరిష్కరించాలని కోరిందని, ఆమెకు వ్యవస్థ పట్ల నమ్మకం కుదిరేలా మాట్లాడి సేవలందించామన్నారు. వరదల సమయంలో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ నేరుగా వెళ్లి ప్రజలకు సేవ చేశారని గుర్తుచేశారు. భారీవర్షాలు, వరదలతో ఇబ్బందులు పడిన ఎన్నో కుటుంబాలకు సమష్టిగా కృషి చేసి సకాలంలో సేవలందించగలిగామన్నారు మహిళలు దశాబ్దాలుగా వివక్షకు గురవుతున్నారని, 50శాతం జనాభా ఉన్న మహిళల అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళల చదువుకున్నప్పుడే కుటుంబం, సమాజం అన్ని విధాలుగా ముందుకు పోతాయన్నారు. ఖమ్మంలో మహిళ మార్ట్ స్త్రీ టీస్టాల్, జిరాక్స్ సెంటర్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల ల్యాబ్ ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, వరద సహాయక చర్యలు, పాఠశాలల్లో విద్యావసతులు సకాలంలో కల్పించామని తెలిపారు. ఈ జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన తనకు విధినిర్వహణలో సహకరించిన అన్ని స్థాయిల అధికారులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధిలో, పాలనలో ముజమ్మిల్ ఖాన్ సహకారం మరువలేనిదని, ఆయనిచ్చిన ప్రోత్సాహం, సలహాలు, సూచనలే పురోగతికి కారణమన్నారు. 11నెలల సమయంలో మహిళల అభివృద్ధిపై ఆయన చూపిన శ్రద్ధ మరువలేదనిదని, అలాగే విద్య, వైద్యం తదితర రంగాలతో పాటు పలు ప్రత్యేక కర్యాక్రమాలతో ప్రత్యేకతను చాటారని కొనియాడారు. అనంతరం ముజమ్మిల్‌ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీ సునీల్‌దత్, నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్, జడ్పీసీఈవోదీక్షా రైనా, ఆర్డీవో నరసింహారావు పాల్గొన్నారు.

సింగరేణి బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



భూపాలపల్లిలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కొత్తగూడెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): 45వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్ తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం భూపాలపల్లిలోని సింగరేణి జీఎం కార్యాలయంలో ఉన్నతాధికారుతో డిప్యూటి సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి లాభల్లో ఉండి సంస్థ ఉద్యోగులక సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియాలది ఏకచత్రాధిపత్యం కాని ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకుని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్త వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్‌లో బొగ్గు ఏ ధరకు అమ్ముతున్నాయి.. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్‌లో సింగరేణి బొగ్గుకు ఉన్న అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద భీమా సౌకర్యం ఇటీవల కల్పించాం. సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడ బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సీఎండి బాలరాంనాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులున్నారు.

గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

కొత్తగూడెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): గోదావరి వరదల వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్యాలయంలో గోదావరి వరదలపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత సింగ్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రతి అధికారి వాహనంలో లైఫ్ జాకెట్లు, టార్చ్‌లైట్లు, తాడు, హ్యాండ్ మైక్ అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ దర్తీదన్ భాగీదారీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గిరిజనులకు ఆధార్‌కార్డు నమోదులు, నవీకరణలు, అయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు జారీ, జీవనోపాధి కార్యక్రమాల నమోదు వంటి కీలకమైన ప్రభుత్వ సేవలు పొందేందుకు గ్రామం, నివాస శిబిరాలను 15రోజులపాటు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా చూడాలి

జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్‌రాజ్‌తో కలిసి రహదారి భద్రతపై జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. రహదారులపై ఉన్న గుంతలు అన్ని పూడ్చాలని సూచించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దబజారు, చిన్నబజారు ప్రాంతా ల్లో పార్కింగ్ కోసం అనువైన స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు. అనంతరం రహదారి భద్రతపై రూపొందించి పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌సింగ్, జిల్లా శాఖ అధికారి భాస్కర్‌నాయక్, జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట రమణ, ఆర్‌అండ్‌బీ ఈఈ. వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, డీఈవో వెంకటేశ్వరచారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పాల్గొన్నారు.

గిరిజన డీఎల్‌ఈడీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) భద్రాచలంలోని గిరిజన డీఎల్‌ఈడీ కళాశాలలో 11వ బ్యాచ్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నటన్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు. కళాశాలలో మొత్తం 50 సీట్లు ఉన్నాయని, విద్యార్థులు ఏజెన్సీ ప్రాంతవాసులై ఉండి, ఇంటర్మీడియట్‌లో 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలని అన్నారు. ఈ నెల 16 నుంచి జూలై 10 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు భద్రాచలం డీఎల్‌ఈడీ కళాశాలలో, ఏటూరునాగారం, ఉట్నూరు ఐటీడీఏలలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 9959575539, 9949493416లలో సంప్రదించాలని కోరారు.

ప్రారంభమైన టీజీఈసెట్ కౌన్సెలింగ్

ఖమ్మంఖానాపురంహవేలి, జూన్17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా అర్హత పొందిన విద్యార్థులకు మంగళవారం నగరంలోని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో కౌన్సెలింగ్ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్‌జాకీరుల్లా తెలిపారు. 105 మంది స్లాట్‌బుక్‌చేసుకోగా 102మంది హాజరైనట్టు తెలిపారు. ఈ కౌన్సెలింగ్ 19వరకు కొనసాగుతుందన్నారు.



కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు

ఆగి ఉన్న డీసీఎంను ఢీకొట్టిన బైక్

- కుమారుడి మృతి, తండ్రికి గాయాలు



మణిచందర్ మృతదేహం

కూసుమంచి, జూన్ 17(ఆంధ్రజ్యోతి): ఆగి ఉన్న డీసీఎంను ద్వి చక్ర వాహనం ఢీకొట్టిన ఘటనలో కుమారుడు మృతి చెందగా, తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట నుంచి ఖమ్మం వైపు వెళుతున్న డీసీఎం డీజిల్ అయిపోవడంతో రోడ్డుపక్కకు డ్రైవర్ వాహనాన్ని నిలిపాడు. రఘునాథపాలెం మండలం వీవెంకటాయపాలెం గ్రామానికి చెందిన బాణోతు మణిచందర్(21), తండ్రి బాలాజీలు ద్వి చక్ర వాహనంపై మోతె నుంచి ఖమ్మం వైపు వెళ్తుండగా ఆగి ఉన్న డీసీఎం లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో మణిచందర్ అక్కడికక్కడే మృతి చెందగా, తండ్రి బాలాజీకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని స్థానికులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మోతె సమీపంలో శుభకార్యంలో పాల్గొని తిరిగి వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం మార్చురీకి తరలించారు. కూసుమంచి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కల్లూరు, జూన్17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన కల్లూరులో సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లోకవరం గ్రామానికి చెందిన ముత్యాల ఎల్లారావు(32), అదే గ్రామానికి చెందిన నరసింహారావులు కలిసి స్థానికంగా గల మధిర రోడ్డువైపున గల ఓ కిరణా దుకాణంలో సరుకులు తీసుకొని ద్విచక్రవాహనంపై రోడ్డు క్రాస్ అవుతుండగా ఖమ్మం వైపు నుంచి సత్తుపల్లి వైపునకు వెళ్తున్న లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందాడు. నరసింహారావుకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుని తల్లి రాంబాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విషపురుగు కుట్టి బాలుడు..

మణుగూరు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విష పురుగు కుట్టి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గుట్ట మల్లారం గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొమరం భాస్కర్ కుమారుడు కొమరం అఖిల్ (10) తన అన్న హరితేజతో కలిసి మంగళవారం తెల్లవారుజామున మూత్ర విసర్జన చేసి ఇంటిలోకి వెళ్లే ప్రయత్నంలో తనకు ఏదో కరిచిందని, కడుపునొప్పి వస్తుందని అన్నకు తెలిపాడు. ఈవిషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు బాలుడిని వెంటనే మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం భద్రాచలం వెళ్తుండగా మార్గమధ్యలో బాలుడు మృతి చెందాడు. మృతదేహాన్ని గుట్ట మల్లారం తరలించారు. కాగా అఖిల్ తండ్రి భాస్కర్ చనిపోవడంతో అన్న హరితేజతో కలిసి పెద్దనాన్న అయిన కొమరం రమేష్ వద్ద గుట్ట మల్లారంలో ఉంటున్నారు. గొందిగూడెం హాస్టల్‌లో అఖిల్ ఆరో తరగతి చదువుతున్నాడు. మరో రెండు రోజుల్లో బడిలో చేర్పించాలని కుటుంబ సభ్యులు భావిస్తుండగా ఇంతలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

చంద్రుగొండ, జూన్ 17(ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా పత్తి, మిర్చి విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తిని మంగళవారం మండల పరిధిలోని బెండాలపాడులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ తెలిపిన వివరాల ప్రకారం.. సుజాతనగర్‌లో లైసెన్స్ కలిగిన విత్తన విక్రయ దుకాణం నుంచి రూ. 9 లక్షల విలువైన 105 పత్తి విత్తన ప్యాకెట్లు, 10.25 కేజీల మిర్చి విత్తనాలను భూక్య శివనాయక్ తీసుకువచ్చి బెండాలపాడులో రైతులకు విక్రయిస్తున్నాడు. ఈ విషయం గ్రామస్థులు ఏవోకి సమాచారం ఇచ్చారు. ఏవో పోలీసులు కలిసి గ్రామానికి చేరుకొని విత్తనాలు విక్రయిస్తున్న శివనాయక్‌ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు. లైసెన్స్ పొందిన ప్రదేశంలోనే విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు విక్రయించాలని, వేరే ప్రాంతానికి తరలించి విక్రయాలు జరిపితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఏవో హెచ్చరించారు.

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

ఖమ్మం లీగల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పటణానికి చెందిన రంగవరపు ఉమామహేష్ అలియాస్ ఉమామహేశ్వరావుకి చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలుశిక్షతో పాటు రూ.3లక్షల 80వేల నష్టపరిహారం చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బిందుప్రియ మంగళవారం తీర్పుచెప్పారు. ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామానికి చెందిన ఫిర్యాది వద్ద ఉమా మహేష్ 2023లో రూ.3లక్షల 80వేలను అప్పుగా తీసుకొని అదేరోజు ప్రాంసరీనోట్ రాసి ఇచ్చాడు. 2014లో రూ.3లక్షల 80వేలకు నిందితుడు చెక్కు ఇచ్చాడు. కాగా నిందితుడి ఖాతాలో తగిన నగదు లేకపోవడంతో చెక్కు తిరస్కరణకు గురైంది. ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసు జారీచేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశాడు. కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో నిందితునికి శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.

ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్

- ఐదుగురు విద్యార్థులు, మహిళకు గాయాలు

కొణిజర్ల, జూన్17(ఆంధ్రజ్యోతి): ఆటోను ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటనలో ఐదుగురు విద్యార్థులు, ఓ మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం మండల పరిధిలోని రామనర్సయ్యనగర్ గ్రామ సమీపంలో జరిగింది. ఎస్ఐ సూరజ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొణిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఇస్లావత్ వంశీ, ధర్మసోతు అర్జున్, 10వ తరగతి చదువుతున్న అంగోతు వీరేందర్, పల్లపు మహేష్, బోసు మహేష్‌లు స్కూల్ నుంచి సొంత గ్రామం రామనర్సయ్యనగర్‌కు వెళ్లేందుకు కొణిజర్ల సెంటర్ నుంచి ఆటోలో ఇంటికి వెళ్లుతున్నారు. వీరితో పాటు అదే గ్రామానికి చెందిన గుగులోతు బద్రి కూడా ఆటో ఎక్కింది. ఆటో రామనర్సయ్యనగర్ గ్రామ సమీపం వద్ద చేలో నుంచి మట్టితో కొణిజర్లకు చెందిన ట్రాక్టర్ రోడ్డుపైకి వచ్చి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులతో పాటు ప్రయాణికురాలు, ఆటో డ్రైవర్ ప్రశాంత్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కొణిజర్లలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అందించి అక్కడ నుంచి ఖమ్మం తరలించారు. వీరిలో వంశీకి తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ సూరజ్, ఎంఈవో అబ్రహం, పాఠశాల సిబ్బంది ఆసుపత్రికి వచ్చి విద్యార్థుల పరిస్థితిని తెలుసుకున్నారు. సంఘటన ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తతో జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

ముంపు నుంచి భద్రాచలాన్ని రక్షించండి

- కరకట్టల నిర్మాణాన్ని పరిశీలించిన సీపీఎం నాయకుల బృందం
- నీటిపారుదల శాఖ ఈఈతో భేటీ
- 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాల ప్రస్తావన



ఇరిగేషన్ ఈఈతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

భద్రాచలం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీ వైపు కరకట్టను త్వరగా పూర్తి చేసి ఈ ప్రాంత వాసులకు ముంపు నుంచి రక్షణ కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్‌లు అన్నారు. నిర్మాణంలో ఉన్న కరకట్ట పనులను సీపీఎం బృందం పరిశీలించింది. అనంతరం ఇరిగేషన్ అధికారులను కలిసి కరకట్ట పనులకు సంబంధించిన అంశాలను చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన కరకట్టను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ కరకట్ట పనులు ఇంకా పూర్తికాలేదన్నారు. ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా కరకట్ట నిర్మాణం పట్ల చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలానికి జరిగే నష్టానికి బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. గతంలో నిర్మించిన పాత కరకట్టను ఎత్తు పెంచి పొడిగించి పటిష్టంగా నిర్మించేందుకు కావలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. గోదావరి ఫ్లడ్ మాన్యువల్‌ను మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కరకట్టను పూర్తి చేసి పాత కరకట్టకు నిధులు మంజూరు చేయాలని లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో దశలవారీ పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇరిగేషన్ ఈఈ, డీఈ, జేఈలతో సీపీఎం బృందం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఈఈ మహమ్మద్ జానీ మాట్లాడుతూ హైలెవల్ రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి అంచనాలను జాతీయ రహదారుల శాఖకు పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసి సుభాష్‌నగర్ కాలనీలోకి వరద నీరు రాకుండా తగు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సర్వే బృందంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, బండారు శరత్‌బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, కుంజా శ్రీనివాస్, అజయ్‌కుమార్, దనకొండ రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

భద్రాచలంలోని కూనవరం రోడ్డులో ఉన్న మిగులు కరకట్ట పనులు, గోదావరి వరదలు, ఫ్లడ్ మాన్యువల్ నవీకరణ తదితర అంశాలపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనాలను నీటిపారుదల శాఖ ఈఈ మహమ్మద్ జానీ ఎదుట నాయకులు ప్రస్తావించారు. ఈ క్రమంలో ఆయన పనులు పురోగతిలో ఉన్నాయని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపినట్లు సీపీఎం నాయకులు తెలిపారు.

ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య



బానోతు లోకేష్(ఫైల్)

టేకులపల్లి, జూన్ 17(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ ఘటన మండలంలోని రేగులతండాలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని రేగులతండాకు చెందిన బానోతు కిషన్ కుమారుడు లోకేష్(22) ఇంటిలో ఎవ్వరూలేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఊరువెళ్లివచ్చిన తల్లిదండ్రులు తలుపు తీయమని తలుపులనుకొట్టిన తీయకపోవడంతో, వారు తలుపులు పగలుకొట్టి చూడగా కుమారుడు ఉరివేసుకొని కన్పించాడు. అతడిని కిందకు దించినప్పటికీ అప్పటికే మృతి చెందాడు. లోకేష్ మృతికి కారణాలు తెలియరాలేదు. సంఘటనా స్థలాన్ని టేకులపల్లి ఎస్ఐ రాజేందర్ పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

నేలకొండపల్లి, జూన్17(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాల దొంగను వాహనాల తనిఖీల్లో నేలకొండపల్లి పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. సదరు వ్యక్తిని పోలీసులు విచారించగా మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సైదులుగా గుర్తించినట్లు చెప్పారు. నేలకొండపల్లి-1, నార్కెట్‌పల్లి-2, మఠంపల్లి-1లో ద్వి చక్ర వాహనాలు, అదే విధంగా మఠంపల్లి పరిధిలో ఓ ట్రాక్టర్‌ను దొంగిలించినట్లు తేలిందని ఎస్ఐ పెంటరి సంతోష్ చెప్పారు. ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్ రికవరీ చేసినట్లు చెప్పారు. సైదులును రిమాండ్ చేసినట్లు ఎస్ఐ సంతోష్ చెప్పారు.

చైన్‌స్నాచింగ్ ముఠా అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ సతీష్‌కుమార్

పాల్వంచ టౌన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : పాల్వంచలో చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన ముఠాను పాల్వంచ టౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సతీష్‌కుమార్ కేసు వివరాలను వెల్లడించారు. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలానికి చెందిన భూక్య వినోద్ మద్యానికి బానిసై ఈజీ మనీకి అలవాటుపడి అదే మండలానికి చెందిన మరో ఇద్దరు మైనర్లతో కలిసి చైన్ స్నాచింగ్‌లకు అలవాటు పడ్డాడు. ఈ గ్యాంగ్ జూలూరుపాడు, కొత్తగూడెం టూటౌన్, త్రీటౌన్‌ల్లో పలు చోరీలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో ఈ నెల9న పాల్వంచ గొల్లగూడెం ప్రాంతంలో అబ్రహం మార్కెట్ నుంచి తిరిగి వస్తుండగా స్పోర్ట్స్ బైక్‌పై అతని వెంబడించి అతని మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసును లాక్కుని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు అందుకున్న పాల్వంచ టౌన్ పోలీసులు, సీసీఎస్ పోలీసులు బృందాలుగా ఏర్పడి వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం పాత పాల్వంచలో వారి ముగ్గురిని గుర్తించి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 23 గ్రాముల బంగారు గొలుసు, మూడు సెల్‌ఫోన్లు, స్పోర్ట్స్‌బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చనున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో పాల్వంచ సీఐ సతీష్, టౌన్ ఎస్ఐ సుమన్, అడిషనల్ ఎస్ఐ కళ్యాణి పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

చింతకాని, జూన్ 17(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన వడ్డెబోయిన నాగరాణిని ఆమె భర్త గోపితో పాటు భర్త కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని మంగళవారం చింతకాని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆమె ఫిర్యాదు చేసింది. నాగరాణి ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగుల్‌మీరా కేసు నమోదు చేశారు.

ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన ఉండాలి

- డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జూన్17(ఆంధ్రజ్యోతి): ఆరోగ్య కార్యక్రమాలపై వైద్యాధికారులు ప్రావీణ్యం ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ సూచించారు. మంగళవారం ఐడీవోసీలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఐటీడీఏ పీవో సూచనల మేరకు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య కార్యక్రమాలతో వైద్యాధికారులు కార్యక్రమాల పట్ల విజయానికి సమగ్ర జ్ఞానం, కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా మాతృ ఆరోగ్యం, పోషకాహార కార్యక్రమాలను అమలు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.జయలక్ష్మి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధువరున్, నాన్-కమ్యూనికబుల్ డీసీజెస్ ఎన్‌సీడీ డాక్టర్ తేజశ్రీ, చైల్డ్ హెల్త్ ఇనిషియేటివ్స్ (సీహెచ్‌ఐ) డాక్టర్ పిస్పందన, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఉల్లాసం

ఖమ్మంస్పోర్ట్స్,జూన్17(ఆంధ్రజ్యోతి): యోగాతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం సిద్ధిస్తుందని ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సిద్ధార్థ యోగా విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడారు. రోజులో కొంత సమయం కేటాయించి యోగాసనాలు సాధన చేస్తే వారిలోని మానసిక వత్తిడి దూరమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో యోగా మాస్టర్ కోదండరావు తదితరులు ఉన్నారు.

ఎర్రవరం నరసింహస్వామికి వైరా ఎమ్మెల్యే పూజలు

వైరా, జూన్ 17(ఆంధ్రజ్యోతి): సూర్యపేట జిల్లా కోదాడ మండలంలోని ఎర్రవరంగ్రామంలోని బాల ఉగ్ర నరసింహస్వామి ఆలయంలో మంగళవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ దంపతులు కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఉగ్ర నరసింహస్వామిని దర్శించుకోవడం చాల ఆనందాన్ని కలిగించిందన్నారు.తెలంగాణ రాష్ట్రంపై ఎల్లవేళలా స్వామివారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమ అబివృద్ధి చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్‌కు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు వైరా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలను,అష్టైశ్వర్యాలను కలించాలని పూజలు చేసిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.వారికి ఆలయ పూజార్లు తీర్థప్రసాదాలను అందచేశారు.



పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పట్టదా?

- అందని గ్లౌజ్‌లు, బూట్లు,సౌకర్యాలు
- అధికారుల కళ్ల ఎదుటే డ్రైయినేజీలు శుద్ధి చేస్తున్న కార్మికులు
- సౌకర్యాలపై మేయర్‌కు ఫిర్యాదు



గ్లౌజ్‌లు, కాళ్లకు బూట్లు లేకుండా గ్యాంగ్ వర్క్ చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ఖమ్మంసంక్షేమవిభాగం, జూన్17(ఆంధ్రజ్యోతి):నగరం పరిశుభ్రతను కాపాడుతున్న ఖమ్మం నగర పాలక సంస్థలోని పారిశుధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు అందటం లేదు. రూ.లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన సౌకర్యాలు శానిటరి ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు నుంచి కిందిస్థాయిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల వరకు వెళ్లటం లేదని తెలుస్తోంది. మూడేళ్లుగా ఇదే తంతూ కొనసాగుతోంది. రెండు నెలల క్రితం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య పారిశుధ్యకార్మికులకు సబ్బులు, అయిల్స్, చెనేత వస్త్రాలు, గ్లౌజ్‌లు, ఇతర వస్తువులను అధికారికంగా పంపిణీ చేశారు. తర్వాత మిగిలిన వాటిని పారిశుధ్య కార్మిలకు పంపిణీ చేయాలని ఆదేశించారు. కానీ తర్వాత వాటి పంపిణీపై పారిశుధ్య కార్మికుల నుంచి రశీదులు తీసుకోలేదు. ఇంకేముంది ఈ వస్తువులు మధ్యలోనే మింగేశారు. ఇలా ఖమ్మం నగర పాలక సంస్థ నుంచి నిధులు వ్యయం చేసిన కొనుగోలు చేసిన పారిశుధ్య సౌకర్యాలు కార్మికుల వరకు వెళ్లటం లేదు. క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన సమయంలోను ఇటువంటి అంశాలను పరిశీలించకపోవటంతో కొంతమంది కార్మికులకు గ్లౌజ్‌లు, బూట్లు తీసుకున్నా వాటిని వినియోగించటం లేదు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పర్యటన సందర్భంగా కార్మికులు తమ గోడును చెప్పుకుంటున్నారు. సౌకర్యాలు కల్పించాలని ఫిర్యాదులు చేసే వరకు వెళ్లింది. వర్షాలు కురిసి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న సమయంలో ఇప్పటికైనా పారిశుధ్య కార్మికులకు సరైన వస్తువులు పంపిణీ చేసి వాటిని వినియోగించేలా కమిషనర్ అభిషేక్ అగస్త్య చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే నగర ప్రజల కంటే ముందుగా పారిశుధ్య కార్మికులే సీజనల్ వ్యాధులకు గురై అవకాశం ఉంటుంది.

కార్మికులు తీసుకోవటం లేదు

సాంబయ్య, పారిశుధ్య పర్యవేక్షకుడు

పారిశుధ్య కార్మికులకు కావాల్సిన బూట్లు, గ్లౌజ్‌లు కేఎంసీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి. మూడుజతలు బూట్లు కావాలని చాలా మంది కార్మికులు వాటిని తీసుకెళ్లటం లేదు. వచ్చినవారికి సౌకర్యాలను అందిస్తున్నాం. అందరూ వాడేలా పర్యవేక్షణ పెంచుతాం..

ప్రజాప్రభుత్వం దేశానికి ఆదర్శం

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శేఖర్‌గౌడ్



ఖమ్మంసంక్షేమ విభాగం, జూన్ 17(ఆంధ్రజ్యోతి): రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయటంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తోందని, రైతురుణమాఫీతో పాటుగా రైతు భరోసాను విడుదల చేసిందని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెక్కా శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులుపాలు చేసి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చిందని ఆరోపించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొంటెముక్కల నాగేశ్వరరావు, బోజెడ్ల సత్యమయ, కొర్పి సీతారాములు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ఖమ్మంచర్చికాంపౌండ్, జూన్17(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ఏరియాలో మంగళవారం భిక్షాటన చేస్తూ 70 ఏళ్ల వృద్ధుడు మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు బాలు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ చెరుకుపల్లి బాలు నగరంలోని ప్రకాష్ నగర్ వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్‌చెరుకుపల్లి బాలు, సభ్యులు సీహెచ్ ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, సీతారాములు,కె.కాశయ్య, పడిశాల వీరస్వామి, గట్టి కొండ చుక్కయ్యపాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి
- వ్యవసాయ మార్కెట్ సందర్శన



నూతన షెడ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీబాయి

ఖమ్మంమార్కెట్, జూన్17(ఆంధ్రజ్యోతి): ప్రధాన కూరగాయల మార్కెట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంతాల్లో అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి ఆదేశించారు. మంగళవారం ఆమె నగరంలోని వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్‌లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. మోడల్ మార్కెట్ నిర్మాణంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న షెడ్లు, డిజైన్, డ్రైయినేజీ వ్యవస్థలపై సంబందిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. గతంలో యార్డులలో ఎక్కువగా ప్రవహించే మురుగు, ఫైర్ సేఫ్టీ, షెడ్లలో పద్ధతిలేని పంటదిగుమతి, ఇరుకు ట్రాఫిక్ తదితర సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షం నీరు యార్డులలోకి రాకుండా వచ్చిన నీరు వచ్చినట్లే డ్రైయినేజీల్లోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మార్కెట్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. యార్డుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈసమావేశంలో రాష్ట్రమార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ రవి కుమార్, జేడీ ఉప్పల శ్రీనివాసరావు, డీడీ పద్మావతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్‌ఛైర్మన్ తల్లాడ రమేష్, జిల్లామార్కెటింగ్ శాఖాధికారి అలీం, సెక్రెటరీ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఏఎస్ వీరాంజనేయులు, మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడేపల్లి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్యశిబిరం



సౌకర్యాలు పంపిణీ చేస్తున్న మేయర్

ఖమ్మంసంక్షేమ విభాగం, జూన్17 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన ఖమ్మానికి అడుగులు ముందుకు పడ్తాయని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. మంగళవారం 25వ డివిజన్‌లో మెప్మా ఆధ్వర్యంలో వంద రోజులు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్మికుల వైద్యశిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. ప్రతీ రెండు నెలలకోసారి క్రమ పద్ధతిలో వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ఉన్నతస్థాయి వైద్యసేవలు అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి పారిశుధ్య కార్మికుడు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. 25వ డివిజన్‌లోని పలు నివాసాల్లో పారిశుధ్యాన్ని మేయర్ పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్‌ను వదిలారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్లపై మేయర్ ఆగ్రహం

25వ డివిజన్‌లో మేయర్ పర్యటన సందర్భంగా పారిశుధ్య కార్మికులు చేతులకు కనీసం గ్లౌజ్‌లు లేక పోవటంతో కార్మికులను మేయర్ ప్రశ్నించారు.గ్లౌజ్‌లు, సబ్బులు, ఇతర సౌకర్యాలు ఇవ్వటంలేదని కార్మికులు ఫిర్యాదు చేశారు. వెంటనే శానిటరీ ఇన్‌స్పెక్టర్లపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కార్మికులకు అవసరమైన సౌకర్యాలను పంపిణీ చేపట్టాలని పారిశుధ్య పర్యవేక్షకుడు సాంబయ్యను ఆదేశించారు. మెప్మా డీఎంసీ సావల సుజాత, టీఎంసీ గుడిపూడి సుజాత రాణి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు గొప్పోజు ఉపేంద్ర, బొల్లికొండ రోజా, ఆర్పీలు వసంత, భానుమతి, రవికుమారి, కృష్ణకుమారి, చంద్రకళ, అనిత పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలపై సర్వే



తిరుమలాయపాలెం, జూన్17(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకంపై ధర్తీ అపజన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకంపై మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో సర్వే చేపట్టారు. సుద్దవాగుతండా, సోలిపురం, లక్ష్మిదేవిపల్లి తండా, తదితర గ్రామాల్లో సర్వే చేపట్టారు. అందరికి ఆధార్‌కార్డులు, ఆయుష్మాన్‌భవ కార్డులు, ఆరోగ్యశ్రీ, విద్యుత్‌సౌకర్యం ఉన్నాయాలేదా అని సర్వేచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్‌సాహెబ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఖలీల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసాలు





శ్రీనగర్ కాలనీలో అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న కార్పొరేటర్ నీరజ, అన్నప్రాశన కార్యక్రమం చేస్తున్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి

ఖమ్మంఖానాపురంహవేలి, జూన్17(ఆంధ్రజ్యోతి): అమ్మబాట అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. గోపాలపురం సెక్టార్‌శ్రీనగర్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. 39 వడివిజన్ మేదరబజార్ అంగన్‌వాడీ కేంద్రంలో కార్పొరేటర్ మడూరి ప్రసాద్, సైదారావు, మెప్మా ఏఎంసీ సుజాత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసంనిర్వహించాట. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, ఆయా రమ్యకృష్ణ, చిన్నారలు తల్లిదండ్రులుపాల్గొన్నారు.

46వ డివిజన్‌లో అన్నప్రాశన కార్యక్రమం

ఖమ్మంసంక్షేమవిభాగం: కాంగ్రెస్ ప్రభుత్వంలో అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ప్రభుత్వ పాఠశాలల వరకు కార్పొరేట్‌కు మించిన స్థాయిలో ప్రభుత్వం సౌకర్యాలను కల్పిస్తోందని 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి పేర్కొన్నారు. మంగళవారం డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అన్నప్రాశన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా పిల్లలకు తల్లులకు అందుతున్న ఆహారం ఇతర సౌకర్యాలను వివరించారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు నాగలక్ష్మీ, సంధ్య పాల్గొన్నారు.

ఇరాన్, గాజాపై దాడులకు నిరసన

ఖమ్మంమార్కెట్, జూన్17 (ఆంధ్రజ్యోతి): ఇరాన్, గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా మంగళవారం బీఆర్ఎస్ మైనారిటీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఆయా దేశాలపై చేస్తున్న దారుణ మారణ హోమాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ కూడలిలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ సంఘ అధ్యక్షుడు తాజుద్దీన్, ఖమర్, మక్బుల్, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శంషుద్దీన్, సద్దాం, ఆసిఫ్, బారాఖాన్ ఉన్నారు.

సర్కారు బడుల్లో విలువలతో కూడిన విద్య

విద్యుత్‌శాఖ ఎస్ఈ

తల్లాడ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్యాబోధన జరుగుతుందని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎంతో ఉపకరిస్తుందని ఖమ్మం విద్యుత్‌శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి అన్నారు. మంగళవారం తల్లాడ మండలం అన్నారుగూడెంలో జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నతస్థాయిలో ఉన్న పూర్వవిద్యార్థులతో ప్రేరణ సభ ఎంఈవో దామోదరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ పాఠశాలలో చదువకున్న రోజుల్లో కూర్చోడానికి కనీసం బెంచీలు కూడా లేవని, విద్యార్థులకు సరిపడా బవనాలు ఉపాద్యాయులు లేకపోవడంతో శీతాకాలంలోనే సక్రమంగా తరగతులు జరిగేవని అయినప్పటికి అప్పట్లో మధిర నియోజకవర్గ స్థాయిలో పదో తగరతి 423మార్కులతో రెండోర్యాంకు సాదించానని ఆయన తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం వల్ల మన పిల్లలు మన కళ్లెదుటే ఉంటారని,అన్నారుగూడెం ఉన్నత పాఠశాలల్లో చదవడం తాము ఉన్నతస్థాయికి ఎదగగలిగామని ఎస్ఈ బాధ్యతల రిత్యా బిజీగా ఉన్నప్పటికి విద్యాసంత్సరంలో ఏదో ఒక రోజు పాఠశాలను సందర్శించి 10వతరగతి విద్యార్థులకు ఫిజిక్స్ సబ్జెక్ట్‌ను బోధిస్తానన్నారు. సభలో ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ బొజ్జా అప్పారావు మహ్మదీయ విద్యాసంస్థలు ఛైర్మన్ షేక్ అబ్దుల్ పాషా, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఎస్ఎస్పీ డీసీ మాజీ ఛైర్మన్ మారెళ్ల లక్ష్మణరావు పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులన్నీ పరిష్కరిస్తాం

తహసీల్దార్ రాంప్రసాద్



దరఖాస్తులు స్వీకరిస్తున్న రాంప్రసాద్

ఖమ్మంరూరల్, జూన్17(ఆంధ్రజ్యోతి): భూభారతి సదస్సుల్లో రైతుల నుంచి వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని రూరల్ తహసీల్దార్ పిల్లి. రాంప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని తెల్దారుపల్లి, తీర్థాల గ్రామాల్లో మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఇప్పటి వరకు మొత్తం 25 గ్రామాలలో గ్రామసభలునిర్వహించామన్నారు. అందులో మొత్తం 1734 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈనెల20 వతేదీతో గ్రామసభలు ముగుస్తాయన్నారు. ప్రతీ దరఖాస్తును పరిశీలించి వాటినిపరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ రవీందర్, ఆర్ఐలు ప్రసాద్, క్రాంతి, వసంత పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులకు భారీ దరఖాస్తులు

తిరుమలాయపాలెం: మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు రైతులు భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. మండలంలోని హస్నాబాద్, బీరోలు గ్రామాల్లో రెవెనర్యూ సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా బీరోలులో 134, హస్నాబాదులో 93దరఖాస్తులు అందించారు. వారసత్వ భూములకు రికార్డులు నమోదు చేయాలని దరఖాస్తు చేశారు. తహసీల్దార్ లూథర్ విల్సన్ మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో జి.సుధీర్, ఆర్ఐలు లక్ష్మణ్, వీరయ్య పాల్గొన్నారు.

22న గొర్రెల పెంపకందారుల సమావేశం



మాట్లాడుతున్న మల్లి బాబుయాదవ్

ఖమ్మంవ్యవసాయం, జూన్17(ఆంధ్రజ్యోతి): ఈనెల 22న జిల్లా గొర్రెల పెంపకందారుల సమావేశం ఖమ్మం బైపాస్‌రోడ్ రామకృష్ణ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నారు. ఈమేరకు మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షుడు మేకల మల్లిబాబుయాదవ్, జిల్లాఅధ్యక్షుడు చిలకల వెంకటనరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ప్రముఖ సామాజికవేత్త లిక్కి కృష్ణారావు, గొర్రెల పెంపకం దారుల జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా మహిళా నాయకురాలు కనక బండి విజయలక్ష్మి మాట్లాడారు. సమావేశం కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్లు మల్లె బోయిన శ్రీనివాస్, గూదే భద్రయ్య, జొన్న బోయిన పాపయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ మారుతి ఎట్టయ్య, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, సంఘాల అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య, మల్లె బోయిన ఉపేందర్ బట్ట కోటేశ్వరరావు, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్ తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు వాకదాని కోటేశ్వరరావు కాలువ నరసింహారావు, పెద్ది బోయిన నారాయణ, తదితరులు పాల్గొన్నారు

టీడీపీ తల్లాడ మండల అధ్యక్షుడిగా శ్రీనివాసరాజు

తల్లాడ, జూన్17 (ఆంధ్రజ్యోతి): టీడీపీ తల్లాడ మండల కమిటీ అధ్యక్షుడుగా సరికొండ శ్రీనివాసరాజు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక కేతినేని థియేటర్‌లో టీడీపీ సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ కేతినేని హరీష్ ఆధ్వర్యంలో పార్టీ మండల, పట్టణ కమిటీలను ఎన్నుకున్నారు ఈమేరకు ఉపాధ్యక్షులుగా రావూరి రవిప్రసాద్, మూకర దోనేష్, ప్రధాన కార్యదర్శిగా వి.నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. తల్లాడ పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా మొక్కా కృష్ణార్జున్, పరుచూరి కృష్ణ ఎన్నికయ్యారు ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు కూచిపుడి వెంకటేశ్వరరావు, దూపాటి భద్రరాజు, నారపోగు ప్రసాద్, కొమ్మినేని రాము పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలే..

- పామాయిల్‌కు స్థిరమైన మద్దతు ధరను నిర్ణయించాలి
- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్



మాట్లాడుతున్న సాగర్

సత్తుపల్లి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నష్టపోయిన పామాయిల్ రైతులకు నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం దిగిరాకుంటే సమరశీల ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హాఫ్‌టైప్ మొక్కలను సాగుచేసిన రైతులు ఈ ఐదారేళ్లలో సుమారు రూ.6లక్షల మేర పెట్టుబడి పెట్టి నష్టపోయారని, ఇప్పటికీ కాతపూత రాని సాగుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకునే బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల ఎకరాల సాగే లక్ష్యంగా పామాయిల్ పంటను వేయాలని రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం హాఫ్‌టైప్ మొక్కలను గుర్తించడంలో, నాసిరకం విత్తనాలతో సాగును గుర్తించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా సాగు చేపట్టిన అన్ని ప్రాంతాల్లో ఉందని, ఈ నష్టానికి కారణమైన అధికారులు, నర్సరీ నిర్వాహకులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని రికవరీ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా క్వింటాకు రూ.25వేల స్థిరమైన మద్దతు ధరను నిర్ణయించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. పామాయిల్ రైతులకు నష్టం చేకూర్చే ముడిచమురు దిగుమతిలో ట్యాక్స్ మినహాయించిన ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు జిల్లాలోని ముగ్గురు మంత్రులు చొరవ తీసుకోవాలని, పామాయిల్ సాగులో నష్టం కారణంగా రాష్ట్ర ఆదాయంపై కూడా తీవ్ర నష్టం చేకూరే క్రమంలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకముందు పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల్లో పర్యటించి పామాయిల్ సాగును పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని రేగళ్లపాడు పామాయిల్ నర్సరీని సందర్శించారు.పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కొక్కెరపాటి పుల్లయ్య, ఉమామహేశ్వరరెడ్డి, నాయకులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, అన్నవరపు సత్యనారాయణ, యలమంచి వంశీకృష్ణ, చెలికాని సూరిబాబు, మోరంపూడి వెంకటేశ్వరరావు, చెలికాని వెంకట్రావ్, బాల బుచ్చయ్య, రాజబాబు, మోరంపూడి పాండు, సర్వేశ్వరరావు, గోపాలరావు పాల్గొన్నారు.

పామాయిల్ సాగుతో అధిక లాభాలు

ఏన్కూరు, జూన్17(ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న పామాయిల్ సాగు చేసి, అధిక లాభాలు పొందాలని వైరా ఏడీఏ కరుణశ్రీ రైతులకు సూచించారు. మంగళవారం రేపల్లెవాడ గ్రామంలోపామాయిల్ తోటలను సందర్శించారు. పామాయిల్ వంటనూనెకే కాకుండా కాస్మోటిక్ ఇండస్ట్రీలోకూడా ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం పామాయిల్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ సాగుకు చీడపీడల తాకిడి తక్కువ, కోతుల భయం ఉండదన్నారు. అతివృష్టి, అనావృష్టివల్ల ఎక్కువ నష్టం ఉండదని తెలిపారు. ఏవో నరసింహారావు, ఏఈవోలు కరుణాకర్, లహరి పాల్గొన్నారు.



నేడు మధిర నూతనబస్టాండ్‌కు శంకుస్థాపన

▸▸ హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొన్నం ప్రభాకర్

మధిరరూరల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మధిరలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు పర్యటించనున్నారు. రూ.100కోట్లతో నిర్మించే మధిర నూతన బస్టాండ్ పనులకు శంకుస్థాపన, నూతన బస్సుల ప్రారం భోత్సవ కార్యయక్రమంలో పాల్గొననున్నారు మధ్యాహ్నం 2గంటలకుజరిగే ఈకారయక్రమానికి మంత్రులు హాజరై శంకుస్థాపన చేయనున్నారు.

పామాయిల్ సాగుతో అధిక లాభాలు



పామాయిల్ తోటను పరిశీలిస్తున్న ఏడీఏ కరుణశ్రీ

ఏన్కూరు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న పామాయిల్ సాగు చేసి, అధిక లాభాలు పొందాలని వైరా ఏడీఏ కరుణశ్రీ రైతులకు సూచించారు. మంగళవారం రేపల్లెవాడ గ్రామంలోపామాయిల్ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పామాయిల్ వంటనూనెకే కాకుండా కాస్మోటిక్ ఇండస్ట్రీలోకూడా ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం పామాయిల్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ ఆయిల్‌పామ్‌సాగుకు చీడపీడల తాకిడి తక్కువ, కోతుల, దొంగలభయం ఉండదన్నారు. అతివృష్టి, అనావృష్టి వల్ల ఎక్కువ నష్టం ఉండదని తెలిపారు. ఏవో నరసింహారావు, ఏఈవోలు కరుణాకర్, లహరి, గోద్రేజ్ ఫీల్డ్ ఆఫీసర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలే..

▸▸ పామాయిల్‌కు స్థిరమైన మద్దతు ధరను నిర్ణయించాలి
▸▸ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్



మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సత్తుపల్లి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నష్టపోయిన పామాయిల్ రైతులకు నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం దిగిరాకుంటే సమరశీల ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హాఫ్‌టైప్ మొక్కలను సాగుచేసిన రైతులు ఈ ఐదారేళ్లలో సుమారు రూ.6లక్షల మేర పెట్టుబడి పెట్టి నష్టపోయారని, ఇప్పటికీ కాత పూత రాని సాగుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకునే బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల ఎకరాల సాగే లక్ష్యంగా పామాయిల్ పంటను వేయాలని రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం హాఫ్‌టైప్ మొక్కలను గుర్తించడంలో, నాసిరకం విత్తనాలతో సాగును గుర్తించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా సాగు చేపట్టిన అన్నిప్రాంతాల్లో ఉందని, ఈ నష్టానికి కారణమైన అధికారులు, నర్సరీ నిర్వాహకులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని రికవరీ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా క్వింటాకు రూ.25వేల స్థిరమైన మద్దతు ధరను నిర్ణయించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని కోరారు.

పామాయిల్ రైతులకు నష్టం చేకూర్చే ముడిచమురు దిగుమతిలో ట్యాక్స్ మినహాయించిన ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు జిల్లాలోని ముగ్గురు మంత్రులు చొరవ తీసుకోవాలని, పామాయిల్ సాగులో నష్టం కారణంగా రాష్ట్ర ఆదాయంపై కూడా తీవ్ర నష్టం చేకూరే క్రమంలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకముందు పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల్లో పర్యటించి పామాయిల్ సాగును పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని రేగళ్లపాడు పామాయిల్ నర్సరీని సందర్శించారు.పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కొక్కెరపాటి పుల్లయ్య, ఉమామహేశ్వరరెడ్డి, నాయకులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, అన్నవరపు సత్యనారాయణ, యలమంచి వంశీకృష్ణ, చెలికాని సూరిబాబు, మోరంపూడి వెంకటేశ్వరరావు, చెలికాని వెంకట్రావ్, బాల బుచ్చయ్య, రాజబాబు, మోరంపూడి పాండు, సర్వేశ్వరరావు, గోపాలరావు పాల్గొన్నారు.



దరఖాస్తు చేస్తున్న రాయల

భూ భారతితో సమస్యల పరిష్కారం

ముదిగొండ, జూన్17 (ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని రాష్ట్ర గిడ్డంగులసంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వర రావు పేర్కొన్నారు. మంగళవారం భూమి సమస్య పరిష్కరించాలని రాయల తహసీల్దార్‌కు దరఖాస్తు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఈ చట్టం వల్ల శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. వానాకాలం సాగుకు రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఉత్సాహంగా మహిళల కోలాటం



కోలాటబృందం సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఏన్కూరు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బురదరాఘవాపురం గ్రామంలో మంగళవారం మహిళలు ఉత్సాహంగా కోలాటం ఆడారు. గ్రామంలోని 30 మంది మహిళలు సుమారు నెల రోజులనుంచి శిక్షణ పొందారు. శిక్షణపూర్తయిన సందర్భంగా గ్రామంలో కోలాటం చూసేందుకు పెద్దఎత్తున గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోలాటం బృందాన్ని గ్రామస్థులు సన్మానించారు. పర్వదినాలు, పండగల సమయాల్లో కోలాటం ప్రదర్శన ఉంటుందని వారు తెలిపారు. కోలాటం వల్ల మానసిక ప్రశాంతతతోపాటు ఐక్యత కలుగుతుందని కళాబృందం సభ్యులు తెలిపారు.

సర్కారు బడుల్లో విలువలతో కూడిన విద్య

▸▸ విద్యుత్‌శాఖ ఎస్ఈ



సభలో మట్లాడుతున్న ఎస్ఈ

తల్లాడ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్యాబోధన జరుగుతుందని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎంతో ఉపకరిస్తుందని ఖమ్మం విద్యుత్‌శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి అన్నారు. మంగళవారం తల్లాడ మండలం అన్నారుగూడెంలో జిల్లప రిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వవిద్యార్థులతో ప్రేరణ సభ ఎంఈవో దామోదరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో చదువకున్న రోజుల్లో కూర్చోడానికి కనీసం బెంచీలు కూడా లేవని, విద్యార్థులకు సరిపడా బవనాలు ఉపాధ్యాయులు లేకపోవడంతో శీతాకాలంలోనే సక్రమంగా తరగతులు జరిగేవని అయినప్పటికి అప్పట్లో మధిర నియోజకవర్గ స్థాయిలో పదో తగరతి 423 మార్కులతో రెండో ర్యాంకు సాధించానని ఆయన తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం వల్ల మన పిల్లలు మన కళ్లెదుటే ఉంటారని,అన్నారుగూడెం ఉన్నత పాఠశాలల్లోచదవడం తాము ఉన్నత స్థాయికి ఎదగగలిగామని ఎస్ఈ బాధ్యతల రిత్యా బిజీగా ఉన్నప్పటికి విద్యాసంత్సరంలో ఏదో ఒకరోజు పాఠశాలనుసందర్శించి 10వతరగతి విద్యార్థులకు ఫిజిక్స్ సబ్జెక్ట్‌ను బోధిస్తానన్నారు. సభలో ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బొజ్జా అప్పారావు మహ్మదీయ విద్యా సంస్థలు ఛైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ పాషా, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఎస్ఎస్సీ డీసీ మాజీ ఛైర్మన మారెళ్ల లక్ష్మణరావు, దారావిష్ణుమోహన్‌రావు, దారా శ్రీనివాసరావు, గోవిందు శ్రీనివాసరావు, అపతి వెంకటరామారావు ప్రసంగించారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తోట శ్రీనివవాసరావు ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.10వేలునగదు ప్రోత్సాహకాలు అందించారు.

అమ్మమాట అంగన్‌వాడీ బాటలో అక్షరాభ్యాసం



అక్షర్యాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

వైరా జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమాశాఖ ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈనెల 11నుంచి17 వరకు అమ్మమాటా అంగన్‌వాడీ బాట కార్యక్రమం పేరుతో ఒక్కోరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగంగా స్థానిక మున్సిపాలిటి పరిధిలో వెలుగు కార్యాలయం పక్కనే ఉన్న అంగన్‌వాడీ-4కేంద్రంలో టీచర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో నూతనంగా చేరిన చిన్నారులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మీ చేతుల మీదుగా సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అమ్మమాటా అంగన్‌వాడీ బాట ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఆయా కుమారి, తల్లులు గర్భిణీలు గ్రామస్థులు పాల్గొన్నారు.

కల్లూరు, జూన్17 (ఆంధ్రజ్యోతి): కల్లూరు పట్టణంలోని అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం బాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ చంద్రశేఖర్ కల్లూరు, చంద్రుపట్ల, పేరువంచ సెక్టార్ల సూపర్వైజర్లు సంధ్యారాణి, సుజాత, భవానీలు పిల్లలకు అక్షరభాస్యం చేయించారు. అలాగే చంద్రుపట్ల గ్రామంలోని అంగన్వాడి పిల్లలకు ప్రముఖ ఫిజియోథెరిపి వైద్యుడు మాగంటి ప్రభాకర్ పలకలు, వాటర్ బాటిల్స్, పెన్నులు, ఆట వస్తువలు, అందించారు. అంగన్వాడి టీచర్లు ఎస్‌కె జహిదాబేగం, సఫీయాబేగం, జ్యోతి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నోట్ పుస్తకాల పంపిణీ

కారేపల్లి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని 1నుంచి 5వ తరగతి గల ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయ రాజు చేతుల మీదుగ పుస్తకాలు పంపిణీ చేశారు. మొత్తం 4864 నోట్ పుస్తకాలు రాగ వాటిని ఆయా పాఠశాలలకు చెందిన ప్రధనోపాధ్యాయులకు ఎంఈవో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌తోపాటు ఉచిత విధ్యబోధన, రెండు జతల దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ఎంఐఎస్ మోతిలాల్ స్టాంగ్ టీచర్ ఎల్.లక్మణ్, పీఆర్టీలు ఆయా పాఠశాలల ప్రధనోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్కేప్ వింగ్ వాల్ మరమ్మతుల్లో జాప్యం

▸▸ వానకాలం సమీపిస్తుండడంతో రైతుల్లో మొదలైన ఆందోళన



మరమ్మత్తులు చేస్తున్న అధికారులు

పెనుబల్లి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రధాన ఎడమకాలువకు కోండ్రుపాడు సమీపంలో ఉన్న ఎస్కేప్ బ్రిడ్జి వింగ్ వాల్‌కు అధికారులు అలస్యంగా పనులు చేపట్టడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వర్షాలకు నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువకు ఉన్న ఎస్కేప్ బ్రిడ్జి వింగ్ వాల్ ధ్వంసం అయింది. వింగ్ వాల్ మరమ్మత్తులు ఏడాదిగా అధికారులు చేపట్టలేదు. ఇప్పుడు వర్షాకాలం మొదలైన తరువాత గత ఆదివారం నుండి పనులు చేపట్టినారు. దీని నిర్మాణం కోసం అధికారులు సుమారు రూ. 17 లక్షలను కేటాయించారు. నిర్మాణం అలస్యంగా చేపట్టడంతో నిర్మాణం పూర్తి అయ్యే దెప్పుడోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నాగార్జున సాగర్ ప్రధాన ఎడమకాలువకు బయ్యన్న గూడెం సమీపంలో యుటి వద్ద అర్ధరా త్రి గండిపడింది. దీంతో గ్రామస్తులు బిక్కు బిక్కు మంటూ కాలం గడిపారు. వరదను నివారించేంయుకు రెండు రోజులు సమయం పట్టింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వింగ్ వాల్ నిర్మాణం కూడా వర్షాలు ముమ్మరంగా రాకముందే పనులుపూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

అధిక సాంద్రత పత్తి పంట పరిశీలన

చింతకాని, జూన్ 17(ఆంధ్రజ్యోతి): అధిక సాంద్రత పత్తి సాగు ద్వారా దిగుబడులు సాధించవచ్చునని మధిర ఏడీఏ స్వర్ణ విజయచంద్ర రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నేరడ, లచ్చగూడెం, నాగిలిగొండ గ్రామాల్లో ఆయన క్షేత్ర స్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. లచ్చగూడెం గ్రామంలో ఆత్మ డైరక్టర్ కొప్పుల గోవిందరావు సాగు చేస్తున్న అధిక సాంద్రత పత్తి సాగును పరిశీలించి పలు సూచనలు చేశారు. అధిక సాంద్రత పత్తితో దిగుబడులు పెరగడమే కాకుండా రెండవ పంట సాగుకు అనుకూలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏవో సోములపల్లి మానస, ఏఈవోలు రాము, ఆయేషా పాల్గొన్నారు.



రైతులకు సలహాలు ఇస్తున్న ఏడీఏ

ప్రభుత్వ విద్య బలోపేతానికి అంతా కృషి చేయాలి



నోట్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈవో దామాల పుల్లయ్య

బోనకల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్య బలోపేతం కొరకు అందరూ కృషి చేయాలని ఎంఈవో దామాల పుల్లయ్య సూచించారు. స్థానిక ఎంఆర్‌సీలో మంగళవారం ఆయన మండలంలోని 33 ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 790 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన 2890 నోటు పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం సకాలంలో పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేసిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తప్పని సరిగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. అదే విదంగా మండలంలో నాల్గవ తరగతి క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కొరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకుంటే ఈ నెల 19వ తేదిన జడ్పీహెచ్ఎస్ జానకీపురంలో ఎంపికలు జరగనున్నట్లు పేర్కొన్నారు.

ఎర్రవరంలో ఎమ్మెల్యే పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజలుచేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

వైరా, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): సూర్యపేట జిల్లా కోదాడ మండలంలోని ఎర్రవరంగ్రామంలోని బాల ఉగ్ర నరసింహస్వామి ఆలయంలో మంగళవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ దంపతులు కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.ఈసందర్భంగా ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఉగ్ర నరసింహస్వామిని దర్శించుకోవడం చాల ఆనందాన్ని కలిగించిందన్నారు.తెలంగాణ రాష్ట్రంపై ఎల్లవేళలా స్వామివారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమ అబివృద్ధి చేసేందకు రాష్ట్ర క్యాబినెట్‌కు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు వైరా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలను,అష్టశ్వర్యాలను కలించాలని పూజలు చేసిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.వారికి ఆలయ పూజార్లు తీర్థప్రసాదాలను అందచేశారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం



అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం

బోనకల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావినూతల గ్రామంలో గల అంగన్‌వాడీ-4 కేంద్రంలో మంగళవారం అక్షరాభ్యాసం మరియు పూర్వ ప్రాథమిక విద్యకు సంబందించి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ అమ్మబాట-అంగన్‌వాడీబాట కార్యక్రమ నిర్వహణలో బాగంగా 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలల్లో చేర్పించడమే లక్ష్యమన్నారు. ప్రీ స్కూల్ పుస్తకాలు, ప్రగతి కార్డుల గురించి వివరించారు. సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు బి. శివనాగేంద్రమ్మ, సిహెచ్ ఉష, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

బోనకల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామిలో బాగంగా 250 గజాల ఇంటిస్థలం, రూ. 10 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని టీజేఎస్ నాయకులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.రమాదేవికి వినతిపత్రాన్ని అందజేశారు. టీజేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యమకారులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, తగిన గుర్తింపును ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా, మండల నాయకులు షేక్ సర్దార్, గుర్రాల నాగేందర్, జిడుగు వెంకటేశ్వర్లు, బీరెల్లి కృష్ణ, వాసు, తాళ్లూరి శ్రీనివాస్, రేగళ్ల వీరయ్య, రంగయ్య శాస్త్రీ, కాలేబు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న టీజేఎస్ నాయకులు

నూతన్‌కల్‌లో వీధి కుక్కల బెడద



వీధుల్లో సంచరిస్తున్న కుక్కలు

తల్లాడ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నూతనకల్ గ్రామంలో వీధికుక్కల బెడద ఎక్కువైంది. గ్రామంలోని వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. చిన్నారులపై దాడిచేస్తూ గాయపరుస్తున్నాయి. స్థానిక గూడూరు రోడ్డులో ఇద్దరు చిన్నారులను దాడిచేసి గాయపరిచాయి. నూతనకల్ గ్రామానికి చెందిన చిన్నారులు వరికొల్లి రుషి, రెహాన ఆడుకుంటుండగా కుక్కలు దాడిచేసి గాయపరిచాయి. చికిత్సకోసం చిన్నారులను పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. గ్రామంలో సంచరిస్తున్న వీధి కుక్కలను నిర్మూలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రాజకీయ లబ్ధికోసమే టీడీపీపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కల్లూరు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ మహాకూటమి బలపడుతున్నందున చూసి ఓర్వలేక బీఆర్ఎస్ అగ్రనేతలు ఇటీవల టీడీపీపై దుష్ప్రచారానికి దిగారని ఆ పార్టీ జిల్లా నాయకులు అన్నారు. మంగళవారం కల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ జిల్లా నాయకులు జాస్తి శ్రీనివాసరావు, కాకర్ల రంగారావు, మండల పార్టీ అధ్యక్షుడు పొట్రు శ్రీనివాసరావులు మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణలో ఏర్పడిన బీఆర్ఎస్ సిద్ధాంతాలను పక్కనపెట్టి ఉపాధి హామీ పథకంలా అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ కుటుంబంలోని వారే పదవులు అనుభవించారని తీవ్రంగా విమర్శించారు. ఏపి ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఎన్టీఆర్ పాలనలో ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలను అన్ని రంగాల్లో సమాన అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. సముద్రం పాలయ్యే గోదావరి మిగులు జలాలతో పోలవరం టు బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుంటే తెలంగాణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం వారి అజ్ఞానానికి నిదర్శనమని టీడీపీ నాయకులు విమర్శించారు. తెలంగాణలో అధికారంలో ఉండగా బీఆర్ఎస్ పాలకులు ప్రజా సంపదను దోచుకున్నారని వారు ఆరోపించారు. దేశంలో ధనిక రాష్ట్రంగా పేరొందిన తెలంగాణను బీఆర్ఎస్ పాలకులు అప్పుల రాష్ట్రంగా తయారు చేసిన ఘనత వారిదేనన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబును కేసీఆర్ విమర్శించినందునే తెలంగాణ బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందన్నారు. టీడీపీ మద్దతుతో తాము అధికారంలోకి వచ్చామన్నా విషయాన్ని విస్మరించి చంద్రబాబును విమర్శించడం కాంగ్రెస్ నాయకులకు తగదన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో రానున్న రోజుల్లో టీడీపీ మహాకూటమి ప్రభుత్వం అధికారంలో రానున్నదని సర్వేలు చెప్తున్నందున ఓర్వలేక రాజకీయ లబ్ధికోసం బీఆర్ఎస్ వారు అనేక రకాలుగా రాజకీయ కుట్రలు చేస్తున్నారని వారు ఆరోపించారు. తెలంగాణలో నాటి సీఎంలు ఎన్టీఆర్, చంద్రబాబునాయుడులు చేసిన అభివృద్ధిపై ప్రజల్లోకి వెళ్లి బహిరంగ చర్చ పెడుదామా అని వారు బీఆర్ఎస్‌కు సవాల్ చేశారు. ఇకనైన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు తమ అధినేత చంద్రబాబునాయుడుపై విమర్శలు మానుకోవాలని టీడీపీ నాయకులు హితవు పలికారు. టీడీపీ నాయకులు కట్టా గోపాలరావు, బానోతు చిట్టిబాబు, ఏడుకొండలు, దూపకుంట్ల మురళి, విజయదాసు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికే మోదీ మొదటి ప్రాధాన్యం

మధిరరూరల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెద్దపీట వేస్తున్నారని బీజేపీ జిల్లానాయకుడు పెరుమాళ్లపల్లి విజయ రాజు తెలిపారు. మంగళవారం మదిర మండలం ఆత్కూరు గ్రామంలో ప్రధాన మంత్రిగా మోదీ 11 ఏళ్ల పరిపాలన పూర్తిచేసుకన్న సందర్భంగా బీజేపీ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. బీజేపీనాయకులు చిలువేరు సాంబశివరావు, కుంచం కృష్ణారావు, దినకర్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాసరాజు



తల్లాడ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): టీడీపీ తల్లాడ మండల కమిటీ అధ్యక్షుడుగా సరికొండ శ్రీనివాసరాజు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక కేతినేని థియేటర్ లో టీడీపీ సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ కేతినేని హరీష్ ఆధ్వర్యంలో పార్టీ మండల, పట్టణ కమిటీలను ఎన్నుకున్నారు ఈమేరకు ఉపాధ్యక్షులుగా రావూరి రవిప్రసాద్, మూకర దోనేష్, ప్రధాన కార్యదర్శిగా వి.నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. తల్లాడ పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా మొక్కా కృష్ణార్జున్, పరుచూరి కృష్ణ ఎన్నికయ్యారు ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు కూచిపూడి వెంకటేశ్వరరావు, దూపాటి భద్రరాజు, నారపోగు ప్రసాద్, కొమ్మినేని రాము, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మదిరరూరల్, జూన్17(ఆంధ్రజ్యోతి):మధిర మండలం దెందుకూరు ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అందించారు. పాఠశాల హెచ్ఎం శ్యామలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ అధికారి రామకృష్ణ , ఎంఈవో వై.ప్రభాకర్ చేతుల మీదుగా అందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం రూ.8వేలు, స్థానికులు జీవన్ రూ.5వేలు మద్దనపుడి జ్యోతి రూ.2వేలు ఈపుస్తకాలకోసం వితరణగా అందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.